మహా చంద్రనాది తైలము,
తలనొప్పి, శిరశ్శూల, కండ్లఎరుపు
జోగొట్టి మెదడకు చల్లదనము నిచ్చును
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్డాఫీసు: ఏలూరు.

ఆంధ్రపత్రిక.

316560

గ్యాండి బెల్టింగ్
తయారైన వరుసు
లభించగలదు.
VB
వాల్కార్టు బ్రదర్సు

The Andhra Patrika, Madras. } Regd No. 1118. Vol. 33 MONDAY 2nd December 1946 No, 205 వెల ఒకఅణా { Founder: K.Nageswara Rao

'ప్రజా పరిషత్తును ఈ నెల 9-న జయప్రదంగా సమావేశ పరచడమే మా లక్ష్యం'

బ్రిటిష్ ప్రధాని హామీ: అట్లీ నెహ్రూ లేఖలు

అన్వయాలలో అభిప్రాయ భేదాలను ఫెడరల్ కోర్టే పరిష్కరించాలని జవహర్లాల్ పునరుద్ఘాటన

అమాత్యపథకం మారదని అట్లీ స్పష్టీకరణ

ఢిల్లీ, నవంబరు 30: "రాజ్యాంగపరిషత్తు సమావేశము ప్రారంభము కావలెనని చేయబడిన నిర్ణయమునుగాని, బ్రిటిషు మంత్రి వర్గము సూచించిన శథకమునుగాని త్రోసివేయవలెననే ఉద్దేశము మాకులేదు" అని నవంబరు 27 తేదీగల సందేశమును బ్రిటిషు ప్రధాని యైన అట్లీగారు పండిత నెహ్రూగారికి అందజేసిరి. ఉభయులకు జరిగిన ఉత్తర ప్రత్యుత్తరములు నేడుదయము పత్రికా ప్రకటనార్థము వెల్లడి చేయబడినవి.

"డిసెంబరు 9 తేదీని రాజ్యాంగపరిషత్తు జయప్రదంగా సమావేశమగునట్లుగా కట్టుదిట్టము చేయులకును అందుకై చేయవలసిన ప్రయత్నములు. చేయుటకును యిప్పుడీ సంభాషణ లుద్దేశింపబడినవి. మీరు తిరిగి డిసెంబరు 9 తేదీకి ఢిల్లీకి చేరుటకు వీలుగా ఏర్పాట్లు చేయబడును" అని అట్లీగారు వ్రాసిరి.

నవంబరు 26 తేదీని పండిత నెహ్రూగారు వైస్రాయికి అందజేసిన సందేశములో యీ లండను సంభాషణలవల్ల కేబినెట్ ప్రయోజనమేమియు కలదని తెలియచేసిరి నెహ్రూగారు యిలా వ్రాశారు: "మేమిప్పుడు ఇండియానందు బయలుదేరి వచ్చినట్లయినచో, బ్రిటిషు రాయబార సంస్థ పథకము ముస్లింలీగువారి ప్రేరేపణ మూలంగా పరిత్యజింపబడుచున్నదనియు, లేదా చాలావరకు మార్పుచేయబడనున్నదనియు, అందుకు మేము కూడా సహకారము కావలసియున్నదనియా అన్వయింపబడును. ముస్లింలీగు సాగించిన ధిక్కారమునకున్నూ, వారు ప్రేరేపించిన దౌర్జన్యములకున్నూ మేము లొంగిపోవుచున్నట్లుగా అగుమనును. అందువల్ల మహాసర్వదాయకములైన ఫలితప్రయత్నమును కేర్పడగలవు కాబట్టి మున్ముందుగా ఒక్క విషయము స్పష్టముగా నిర్ధారణ కావలెను. అదేమనగా, ఇంతవరకు స్థిరనిర్ణయములుగా ఒప్పుకోబడియున్న వ్యవహార పథకములు కొనసాగునట్లుగా తోడ్పాటు ఒసంగబడునని నిర్ణయించుకోబడిన వ్యవహార ధోరణిలో మార్పు లేకుండా సాగుతూ ఉండగలదనియు నిర్ధారణ కావలెను.

పండిట్ జవహరిలాలు నెహ్రూగారికి, సి. ఆర్. అట్లీగారికి, వైస్రాయికి యీ క్రింది ఉత్తర ప్రత్యుత్తరములు జరిగినవి.

వైస్రాయికి నెహ్రూ వ్రాసినలేఖ

నవంబరు 26 తేదీని వైస్రాయికి పండిట్ నెహ్రూ యీ కింది రీతిగా ఉత్తరము వ్రాసెను.

ప్రియమైన వేవెల్ ప్రభూ!

నేడు మీతో నేను సంభాషించినప్పుడు యీ వారం లో లండనునకు విచ్చేయవలసినదిగా బ్రిటిషు ప్రభుత్వమువారు మాలోకొందరికి పంపిన ఆహ్వానమును మీరు నాకు అందచేసియుండిరి. ఈ విషయములో నా సహచరులతో నేను సంప్రతించితిని. మీరు సూచించిన నీమయమునుగూర్చి మేము

(2-వ పేజీ చూడుడు)

మదరాసు అసెంబ్లీ

మదరాసు, డిశంబరు 1: మదరాసు అసెంబ్లీ రాబోవు జనవరి 16 వ తేదీన సమావేశ పరచబడునని తెలుస్తున్నది.

మదరాసు, డిశంబరు 1: మదరాసులో నిన్న రాత్రియంతా యీదినం పొడుగునా వంతధారగా వానకురస్తున్నది. ఉదయం 4 గంటలకు మొదలు 12 గంటలలో 2.55 అంగుళాల వానపడింది.

"5 లేక 6 రోజుల్లో తిరిగివస్తాం"

నెహ్రూ ప్రకటన

కరాచి, డిసెంబరు 1: విమానం ఎక్కబోయేముందు పండిట్ నెహ్రూ ఉత్సాహంగా కనిపించారు. "ఐదు లేక ఆరు రోజులలో తిరిగి వస్తాం. రాజ్యాంగ పరిషత్తు సమావేశానికి ముందే తప్పక వస్తాం" అని నెహ్రూ పత్రికా విలేఖరులతో అన్నాడు

వందలాది ముస్లింలీగు వాలంటీర్లు జిన్నాకు వీడ్కోలు చెప్పారు. విలేఖరులతో జిన్నా ఏమీ చెప్పలేదు.

నల్గురు నాయకులతో వైస్రాయి వేవెల్ ప్రయాణం

ఒకే విమానంలో ఆదివారం ఉదయం లండన్‌కు బయలుదేరారు

ఐదారురోజులలో తప్పక తిరిగివస్తామని నెహ్రూప్రకటన

కరాచీ, డిసెంబరు 1: వైస్రాయి లార్డ్ వేవెల్, పండిట్ నెహ్రూ, జిన్నా, లియాకత్ అలీఖాన్, సర్దార్ బలదేవ్ సింగ్‌గారలు, వారి వారి ఉద్యోగులు కలసి ఈ ఉదయం 7-15 గంటలకు కరాచీ విమానాశ్రయంనుంచి లండన్‌కు ప్రత్యేక విమానంలో ప్రయాణమై వెళ్లారు.

కేంద్రప్రభుత్వ రక్షణశాఖ సభ్యుడైన సర్దార్ బలదేవ్ సింగ్ గారికి కరాచీనిక్కులు సుకుసింగ్ సభలో ఉత్సాహభరితులై స్వాగతం చెప్పారు. స్వాగతానికి సమాధానం చెబుతూ తన ఇంగ్లండు ప్రయాణప్రశక్తిని తెచ్చాడు. లండనుకు వెళ్లడంవల్ల ఏమి ఫలితం చేకూరుతుందో తాను చెప్పలేననికూడా బలదేవ్ సింగ్ గారన్నారు. భారతదేశ విభజనకు ఎట్టి ప్రయత్నం జరిగినప్పటికీ నిక్కులు శక్తికొద్దీ ప్రతిఘటించేమాట తథ్యమనిమాత్రం చెప్పగలనన్నారు.

నవఖాలీ, బీహారు మొదలైన సాంఘిక ప్రాంతాలలోని నిక్కులు శాంతిస్థాపనకై చేసిన చేస్తున్న కృషిని బలదేవ్ సింగ్ గారు అభినందించారు. శాంతి రక్షణ విషయంలో అందరూ సహకారంతో పనిచేయడం అవసరమనికూడా ప్రేక్షకులను ఉద్బోధించాడు.

జిన్నా, లియాకత్ అలీఖాన్ గారలు ఈ అపరాహ్నం (30-వ తేదీ) వైస్రాయితో అరగంటసేపు కలసి సంప్రతించారు.

లండన్‌లో కార్యక్రమం

జిన్నా, లియాకత్ అలీఖాన్ గారలు డిసెంబరు 3 వ తేదీ మంగళవారనాడు ఉదయం 10 గంటలకు ఇండియాను త్రిపెక్షిక్ లారెన్సును కలుసుకుంటారు. ఆ రోజునే అపరాహ్నం 2-30 గంటలకు ప్రధాని అట్లీతోకూడా మాట్లాడతారు.

బ్యాంకింగ్ హోం భవనంలో డిసెంబరు 4-వ తేదీన నాయకులు రాజుగారితో విందారగిస్తారు. ఆ సాయంత్రమే ఒక విందు సందర్భాన శామన్సభవనంలో అమాత్యత్రయాన్ని కలుసుకుంటారు.

కేంద్రప్రభుత్వ ఉపాధ్యక్షుడు పండిటు నెహ్రూ, రక్షణశాఖమంత్రి సర్దార్ బలదేవ్ సింగ్ గారలు తమతమ కార్యదర్శులతో నవంబరు 30 వ తేదీ సాయంత్రం 6-20 గంటలకు డకోటా విమానంలో మారిపూర్ విమానాశ్రయం వద్ద దిగారు.

భారత ప్రతినిధివర్గ విజయం

దక్షిణాఫ్రికా భారతీయసమస్య పై ఐక్యరాజ్యసమితి ఉపసంఘనిర్ణయం

అంతర్జాతీయ కోర్టు విచారణకు పంపాలనే స్మట్స్ సూచన నిరాకరణ

న్యూయార్క్, నవంబరు 30. ఐక్యరాజ్యసమితి రాజకీయ, చట్టపరమైన సంఘముల జాయింటు సమావేశం దక్షిణాఫ్రికా సమస్య విషయంలో ఫ్రాన్స్, మెక్సికో ప్రతినిధుల ప్రతిపాదనను అంగీకరించింది. నిన్నటి ఐక్యరాజ్య సమితి సమావేశంనాటి! ఈసమస్యా సంస్కారం విషయంలో ఇండియా, దక్షిణాఫ్రికా ప్రభుత్వాలు ఏం చర్య తీసుకున్నదీ నివేదించాలని ఫ్రాన్స్ మెక్సికో ప్రతిపాదన కోరింది. ఈ ప్రతిపాదనకు 24 గురు వోట్లు అనుకూలంగానూ 19 వోట్లు ప్రతికూలంగానూ వచ్చినవి. ఆరుగురు తటస్థంగా ఉండిపోయినారు.

వోటింగ్ జరుగుచున్నప్పుడు దక్షిణాఫ్రికా ప్రధాని ఫీల్డ్‌మార్షల్ స్మట్స్ కూడా సమావేశానికి హాజరైనాడు.

ఫ్రాన్స్ మెక్సికో ప్రతిపాదనలపై వోటు తీసుకోవడానికి ముందు భారత ప్రతినిధి విజయలక్ష్మి పండిట్ తన తీర్మానాన్ని ఉపసంహరించుకుంటున్నానని ప్రకటించింది.

స్మట్స్‌లేని దక్షిణాఫ్రికా భారతీయ సమస్యను విచారణార్థం అంతర్జాతీయ కోర్టుకు పంపాలని సూచించారు.

భారతప్రతినిధి చాగ్లాగారి సూచనను ప్రతిఘటించారు. ప్రపంచ రాజ్యసమితి ప్రత్యేకం దక్షిణాఫ్రికా భారతీయుల స్థితిగతులను విచారించడానికి ఒక కమీషను ఏర్పాటు చేయడ ఆవశ్యకం లేదుగాని, అంతర్జాతీయ కోర్టు అలాంటి పనిచేయడానికి భారత ప్రభుత్వం అంగీకరింపదని ఆయన స్పష్టం చేశాడు. అంతర్జాతీయ కోర్టును రాజకీయాల్లోకి ఈడవడం ప్రమాదకరంఅని చాగ్లాగారు హెచ్చరించారు.

సోవియట్ ప్రతినిధి గ్రోమికోవ్ ఫీల్డ్ మార్షల్ స్మట్స్ రెండవ ప్రతిపాదనకూ మొదటి ప్రతిపాదనకూ అంతే వ్యత్యాసం ఏమీ లేదన్నారు.

తరువాత, ముందు ఏ తీర్మానంమీద వోటు తీసుకోవాలనే విషయమై తీవ్ర చర్చ జరిగింది.

అమెరికా, గ్రీస్, నెదర్లాండ్స్, బ్రెజిల్ ప్రతినిధులు ఫ్రాన్స్, మెక్సికో ప్రతిపాదనకు ప్రతికూలంగా వోటుచేయాలని హెచ్చరించారు.

సమావేశం ప్రారంభం అయిన రెండు గంటలకు వోటింగు ప్రారంభం అయింది. బ్రిటన్, అమెరికా, ఆస్ట్రేలియా, నార్వే, కెనడా, గ్రీస్ మొదలైన దేశాలు తీర్మానానికి వ్యతిరేకంగా వోటు చేశారు.

రష్యా, చైనా, ఫ్రాన్స్, మెక్సికో, ఫిలిప్పీన్స్, పోలాండ్, సిరియా సౌదీ, అరేబియా, సీయా, ఇరాక్, ఇరాన్, ఈజిప్టు, ఇథియోపియా, మొదలైన దేశాల ప్రతినిధులు 24 గురు తీర్మానానికి అనుకూలంగా వోటుచేశారు.

వోటు భారత ప్రతినిధివర్గానికి విజయమే అని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రతినిధులు, విజయలక్ష్మి పండిట్‌ను అభినందించారు. విజయలక్ష్మి పండిట్ ఫీల్డు మార్షల్ స్మట్స్‌ద్దరుకల్సి కరస్పర్శ చేసింది. "మీరు తృప్తిపడ్డారా?" అని స్మట్స్ విజయలక్ష్మి పండిట్‌ను అడిగారు. "తృప్తి చెందలేదు. అసంతృప్తినీ పొందలేదు." అని ఆమె బదులు చెప్పింది

"మీ ప్రకటన విన్నాను. చాలా బాగుందిఅని అనుకొన్నాను" అని స్మట్స్ అన్నాడు.

"దక్షిణాఫ్రికా యుద్ధనేర్పుల గురించి మీరు ప్రస్తావించవలసింది కాదు". అని స్మట్స్ సూచించాడు. "నేను అలా ఏమీ అనలేదు. దక్షిణాఫ్రికాలోని నేరాలు, యుద్ధానికి చాలా తీసిన నేరాలను పోలి ఉన్నాయనే నేను అన్నాను." అని విజయలక్ష్మిపండిట్ స్పష్టంచేసింది.

"భగవంతుడు దట్టిగాటిని నివారించుగాక" అని స్మట్స్ అన్నాడు.

పోతూ విజయలక్ష్మి పండిట్‌ను ఉద్దేశించి "నీవూ, నేనూకూడా కఠినంగా ఈ ప్రపంచాన్ని ప్రతిఘటించాల్సిఉంది తల్లీ" అని స్మట్స్ అన్నాడు.

'జనాభానుమార్చడం అసంభవం'

ముస్లింలీగ్ అధ్యక్షుని అసందర్భ ప్రకటనకు సర్దార్ పటేల్ సమాధానం



నాగపూరు, నవంబరు 20: "జనాభాను పరటా చేయవలసిందనిజిన్నా చెపుతున్నాడు. ఇది అసందర్భము. అది ఎన్నడూ సాధ్యము అయ్యేపనికాదు" అని ఇక్కడ పెద్ద బ్రహ్మాండమయిన సభలో సర్దార్ వల్లభభాయి పటేల్ ఉపన్యసిస్తూ చెప్పినాడు.

పటేల్ ఉపన్యాస సారాంశము.

"దక్షిణ హిందూస్తానములో ఉంటూ ఉన్న ముస్లిము ఉత్తర హిందూస్తానము వచ్చి ఉంటారని ఎవరూ నమ్మలేరు. ఉత్తర హిందూస్తానపు హిందువులు దక్షిణ హిందూస్తానము పోవడమన్నూ అసంభవము. పందిమంది జిన్నాలు బయలుదేరి ప్రయత్నముచేసినా ఇక్కడివారు అక్కడి వారు ఇక్కడికి రావడము అసంభవము.

రాజ్యాంగపరిషత్తులో గడ నిర్ణయించిన తేదీన ఢిల్లీలో సమావేశము అవుతుంది. ఈ విషయములో ఆలస్యము కావడము ఇకను ఎంతమాత్రమూ సహించలేకూడదు. ఇప్పటికే అయిదు రూపాలు గడచిపోయినవి. ఇంక ఈ విషయములో హాయిదా అనేదిలేదు."

ఈ విధముగా చెప్పి సర్దార్ పటేల్ ప్రస్తుత దేశపరిస్థితులను గురించి సింహావలోకనముచేసి జిన్నాసాయిబు దౌర్జన్యముతో పాకిస్తాన్ సంపాదించవలెనను కొన్నాడు. ముస్లిములీగువారు పాకిస్తాన్ ఇంకా పట్టుదలగానే ఉన్నారు అని అన్నాడు.

"కాంగ్రెసువారున్నూ ముస్లిములీగువారున్నూ కలసి ఆరోగ్యసహకారముతో పనిచేసేట్లయితే మామూలుస్థితిగతులు ఏర్పడులేవు. ఈ సందర్భములో ప్రజలలో పిరికితనము ఎంతమాత్రమూ పనికిరాదు. పోలీసువారి సహాయముతోనూ మిలటరివారి సహాయముతోనూ నిమిత్తములేకుండా ప్రజలు గుండాలను ఎదుర్కొనవలెను. ప్రజలే పోలీసుల మాదిరిగా తయారుకావలెను. తమనూ తమ ఇరుగుపొరుగువారినీ కాపాడవలెను. చిల్లర మల్లర విషయాలలో కాంగ్రెసువారు తగవులాడరాదని నా సలహా. కాంగ్రెసువారు వర్గ సామరస్యముకోసము పాటు ఈనాటి విపరీతావస్థను పోగొట్టవలెను. మీరాష్ట్రములో (సి. పి. లో) వర్గ వైషమ్యాల చిక్కులు లేనందుకు నాకు చాలా సంతోషముగా ఉంది. ఈ రాష్ట్రములో ఈనాటి ప్రశాంత వాతావరణాన్ని ప్రజలు చెడనీకుండా ప్రభుత్వమువారితో సహకారము చేస్తారని విశ్వసిస్తున్నాను."

'గజ్నిఫరాలీ రాజపుత్రవంశీయుడు'

ఆయన, ఆయన అనుచరులు హిందూమతం స్వీకరించాలని డా॥ ఖరే ఆహ్వానం

నాగపూరు, నవంబరు 30: "ఏపరిస్థితులలోనూ పాకిస్తాన్ అనేది అసంభవము అని జిన్నాకు ఎప్పుడో నన్నే ఉండవలసింది." అని డాక్టరు యస్. బి. ఖరే ఒక ప్రకటనము చేసినాడు" జిన్నా ఇప్పుడు ఇక్కడనే పాకిస్తాన్ కావలెనని రెండు రాజ్యాంగ పరిషత్తులు ఏర్పడవలెననీ జిన్నా ఇటీవల ఒక ప్రకటనము చేసినాడు. ఆ ప్రకటనము పాకిస్తాన్ అగిరిస్తే ఆయా ప్రదేశాలలో మైనారిటీల సమస్యయున్నూ వెంటనే పరిష్కారము అవుతుందని అన్నాడు. పాకిస్తాన్‌ను అంగీకరించగానే హిందూ మెజారిటి ప్రాంతాలలో ముస్లిము మైనారిటి సమస్య పరిష్కారము అవుతుందని అంటున్నాడు. బాగుంది. అసలు భారత దేశములోనే హిందువులు మెజారిటిగానూ ముస్లిములు మైనారిటిగానూ ఉంటున్నారు. ఈ మైనారిటిగా ఉంటూ ఉన్న ముస్లిము సమస్యపరిష్కారము కావడానికి ఇప్పుడు అంతరాయము ఏమిటి? అయితే పాకిస్తాన్ అంగీకరించకపోయేట్లయితే దేశములో పరిస్థితులు దేశములోనాటి మాదిరిగానే ఉంటవని జిన్నా అంటున్నాడు. ఈ విధముగా ఆయన దేశాన్ని బెదిరిస్తున్నాడు. అందువల్ల ఏ పరిస్థితులలోనూ పాకిస్తాన్ అనేది అంగీకరించడము అసంభవము అని జిన్నాకు గట్టిగా తెలియచెప్పవలెను. ఇది ఎన్నడో ఆతనికి చెప్పిఉండవలసింది.

(2 వ పేజీ చూడుడు)

గాంధిజీకి కొద్దిలో అపాయంతప్పిపోయింది

వెదురువంతెన దాటుతూ ఉండగా కాళ్లువణికి చేతులపట్టుతప్పింది

శ్రీరాంపూర్, నవంబరు 30. "తూర్పు బెంగాలులో నే నెంతకాలం ఉంటానో తెలియదు గడువు అంటూ ఏమీలేదు. ఇక్కడ ఉంటం ఎంతకాలం అవసరం అని అనుకుంటానో అంతకాలం ఉంటాను. జీవితాంతంవరకూ ఉండవలసి రావచ్చు. హిందువులూ, ముస్లింలు సఖ్యతగా ఉంటానికి ఏంచేయాలో, ఆ పనంతా చేయడానికి ప్రయత్నిస్తాను. మనం ప్రయత్నించగలవాళ్లమేగాని, ఫలితం భగవదధీనం కదా" అని గాంధిజీ యునైటెడ్ ప్రెస్ విలేఖరి ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు,

శ్రీరాంపూర్‌లోని ముస్లింలం గాంధిజీని నిన్న సాయంకాలం ప్రార్థనలకు తమవాడకు రావలసిందిగా కోరారు. గాంధిజీ ఒకమైలు నడిచి అక్కడకు వెళ్లారు. దారిలో ఒక వెదురు బద్దలతో ఏర్పాటైన వంతెనమీదగా పోవలసివచ్చింది. ఆ వంతెన మీదనడుస్తూ ఉండగా గాంధిజీ కాళ్ళువణకడం ప్రారంభించినవి. పక్కనున్న బద్దలను పట్టుకుంటూ నడుస్తున్నారు. కాని చేతులూ ఆ బద్దలనుండి జారినవి. కాస్తయితే కిందపడిపోయి పడిపోవలసిందే. ఇంతలో గాంధిజీ ముందు నడుస్తున్న నిర్మల్ బోస్ గాంధిజీని పట్టుకొని సెంపాదిగా నడిపించుకోపోయాడు.

ఈ వంతెనలమీద నడవడానికి ప్రత్యేక నైపుణ్యం కావాలి. గాంధిజీ ఈ రోజంతా చేలల్లోఉన్న వెదురువంతెనల మీద నడవడం ప్రారంభించారు.

నిన్నటి ప్రార్థన సమావేశానికి ముస్లింలు చాలామంది వచ్చారు. అందరూ నిశ్శబ్దంగా ఉన్నారు. ఒక మాల్వీయరాన్ పఠనం చేశాడు. మరో మాల్వీ తాను వ్రాసిన రెండు గీతాలను ఉర్దూ, బెంగాలీలో గానంచేశాడు. ముస్లింలు యావన్మందీ లోగడ జరిగిన వాటికి పశ్చాత్తాప పడుతున్నారనీ, తమను క్షమించవలసిందిగా హిందువులను ప్రార్థిస్తున్నారనీ, హిందువులందరూ తిరికి వచ్చి సోదరులవలె ఉండవలసిందిగా కోరుతూ ఉన్నారనీ, ఈ మాల్వీ ఈ గీతాల్లో వివరించాడు.

"పాల్గొనితీరుతుంది"

సర్దార్‌పటేల్ విస్పష్ట ప్రకటన

నాగపూర్, నవంబరు 30: "ముస్లింలీగ్ రాజ్యాంగ పరిషత్తులో పాల్గొనదు మీరు ఎందుకు అనుకోవాలి? వారు రావలసి వస్తుంది. పరిషత్తులో పాల్గొంటారనే నేను అనుకుంటున్నాను. తాత్కాలికప్రభుత్వంలో చేరం అని ముందుగా ప్రభుత్వమరి తరవాత చేరలేదా? పరిషత్తులో పాల్గొననివారు వెనకపడే ఉంటారు"

అని సర్దార్ వల్లభాయ్‌పటేల్ పత్రికా విలేఖరుల సమావేశంలో ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ముస్లింలీగ్ ప్రతినిధులు పోటు కాలపోతే ప్రజా పరిషత్తును ఎలా చేస్తారు అని ఒక విలేఖరి ప్రశ్నే "ప్రజా పరిషత్తు తాత్కాలికంగా ఒక ప్రత్యేకపని చేయడానికి ఏర్పడింది. ఆ పని అయ్యాక కాగానే అది రద్దయి పోతుంది" అని పటేల్ సమాధానం చెప్పారు.

"కోప్రాన్"
ఇండియాలో ముఖ్యమైన
స్వదేశీ టూత్ పేస్టు



కోప్రాన్ కెమికల్ కంపెనీ, బొంబాయి.
మద్రాసు డిస్ట్రిబ్యూటర్లు:
ఓరియంటల్ మర్కంటైల్ ఏజన్సీ, 99-A, ఆర్మీనియన్ వీధి.

మీరట్ కాంగ్రెస్ మహాసభ విశేషాలు

["ఆంధ్రపత్రిక" ప్రత్యేకవిలేఖరి]

మీరట్ చరిత్రను నిర్మించుకొంది; రక్త పాతంతోనో, మసీ వర్ణాలతోనో నేను చెప్పలేను. ఈ సమావేశానికి, మొదట అన్నీ అపశకునాలే అయినయి. మొదటిది మరి సంక్షోభం. బెంగాల్ ఘాతుకాలు, బీహారు రక్తపాతాలు, ఇతరచోట్ల అక్కడక్కడ ఇట్టివే మరుతాలూను. రెండోది ఈ సమావేశానికి పృథ్వీ నిరోధకంగా తయారయింది. ఇప్పుడిక్కడ నడి శీతాకాలం సాగుతోంది. పన్నులోంచి కణకుపట్టించే చలికో, మీరట్ శీతాకాల నివాసానికి అదన్న ప్రదేశ మవతేను. కాని నైతికంగానూ, రాజకీయంగానూ కూడా ఈ సమావేశ మత్యవసరమయింది. జిన్నాకు జవాబు చెప్పాల్సి ఉంది. వైస్రాయి వేవెలుకు జవాబు చెప్పవలసి వచ్చింది. కేంద్రప్రభుత్వంలోనూ, అసెంబ్లీలోనూ ఉన్న కాంగ్రెస్ పక్షాలకు, భారత రాజ్యాంగసభను తయారుచేసే విధానంలో ఆదేశా లియ్యవలసిఉంది. ఇన్ని పనులూ జరిగాయి. ఈ సమావేశం సాధించిన విషయాలను సింహావలోకనం చేసుకొంటే, మనం చేసినపనులకు గర్వపడవచ్చును.

మీరట్ పౌరులు సగర్వంగా తమది చారిత్రాత్మక పట్టణమన్న విషయం మనకు జ్ఞప్తిచేస్తారు. ఢిల్లీలో ప్రాచీన హస్తినాపురం శిథిలావస్థలో ఉన్నది. కాని వ్యాసప్రోక్త ఇతిహాసరూపంలో చిరస్థాయి నందుకొనేశక్తి ఉంది. పూర్వ మీ దేశము బాధ్యతగల నాగరికతకు స్థావరమయింది. తర్వాత ఇస్లాంమతం ప్రాబల్యం వహించింది. భారత స్వాతంత్ర్య యుద్ధంలో మొదటి సిరంగినుండు ఇక్కడే పేలింది. మీరట్ కృపలానీ పట్టణం నిర్మాణ కార్యక్రమంలో ప్రముఖాంగమైన ఖద్దరుకు ప్రచారకుడుగా వినయంతో బయలుదేరి ప్రథమ గౌరవ మిక్కడే అందుకొన్నాడు. కాబట్టి ఆయనకు ద్విపక్షీయతకంగా ఉల్లాసం కలిగింది.

* * *

మహాసభా సమావేశం ఆర్థికంగా చాలా దెబ్బతిన్నదంటున్నారు. గార్ముక్తేశ్వరం వారి సమావేశాన్ని పమూత్రేందుకుప్రయత్నించారు. సభానిర్మాణకులు, సన్నాహాలలో భేదాభిప్రాయాలుపడ్డారు. లక్షలు కొద్దీమను స్యులూ, డబ్బాచేర్తాయని లెక్కవేశారు. ఎటుచూసినా అంకెలు లక్షకందుకొలేదు. ప్రేక్షకుల సంఖ్యనుబట్టే, ఆదాయాలు, ఇతర ప్రదర్శనాలు ఇత్యాదులనేకముటాయి.

హఠాత్తుగా సన్నాహాల నన్నింటిని తగ్గించుకోవలసి వచ్చేటప్పటికి ప్రేక్షకుల పరిక్షట్టవలసి వచ్చింది. స్థానికంగా ఉన్న కాంగ్రెసు వారిలో పక్షులుండటమే, ఈ సన్నాహాలు సరిగా జరగక పోవటానికి కారణమేమోనని నా అనుమానం. అంతా తొందర తొందరగా చెయ్యవలసివచ్చింది. చివరికి సమావేశ కార్యక్రమం కూడా తొందర తొందరగానే జరుపుకోవాల్సి వచ్చింది. అయినప్పటికీ, ఒక పవిత్రగాంభీర్యమైన వాతావరణంలో శీఘ్రనిర్వహణ దక్షతతో పనులన్నీ సరవేరాయి. మమ్మల్ని పిలుస్తున్న మాపట్టణాలకూ, పల్లెలకూ ఇంత తొందరగా బయలుదేరగలిగినందుకు మాకూ సంతోషమేకలిగింది.

* * *

ఆహ్వానసంఘాధ్యక్షుడు చౌదరీ రఘువీరరాయణసింగును ఈయుగ నాగరికతకు ప్రతినిధి అనవచ్చును. మక్తాబ్‌లో విద్య నభ్యసించి, ఉర్దూ, పారసీకాలలో గ్యాతి సంపాదించాడు. అతి ధారాళమూ స్వచ్ఛమూ అయిన ఉర్దూభాషలో ఆయన స్వాగతోపన్యాసం చదివారు. 1920 లో సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్న ఆ రాష్ట్రపు కాంగ్రెసు పాతకాపు. స్థానికపురుషులకాధ్యక్షుని లాంటి ఇతరులు కూడా పాండిత్యంలో ఏమీ తీసిపోమనే అనిపించారు. వల్లభాయిపటేలు గూడా ఉపన్యాసమధ్యంలో కవిత్వంలోకి ఉరికారు. ఇక్కడజనం కవిత్వం వ్రాయనస్వాతంత్ర్యం పాడటంలోకి దినుతారనిపిస్తుంది.

* * *

సభా వేదిక శిల్పకళామయంగా ఉంది. నా మనుకులు అలవటు తీర్చుకొనేందుకు, ఇష్టమెచ్చినట్లు దొర్లేందుకు, వీలుగా ఉంది. కాంగ్రెస్ సోషలిస్టు నాయకులకే కాక, పయిశ్రేణికి చెందని వారికి కూడా వేదిక పయి ప్రవేశం దొరుకుతుంది. గౌరవనీయులు, మధ్యగల ప్రధాని టి ప్రకాశంగారు వేదికపై ఉండటం కుతూహలం కలిగించింది. పాత కాంగ్రెసు వ్యక్తి, అనేకగార, ఈ జీవితంలో ఆకర్షింప బడకుండా ఉండలేకపోయారు. ఇవ అందమైన మహారాష్ట్ర తెలుగాణాలో ఆయన ప్రత్యక్షమయినా, వల్లభాయిపటేల్, కృపాలానీగారు కూడా ఒకర్ల నొకర్లు అలవటు పెట్టుకొని మార్చుకొన్నారు. మతపరిశుద్ధత నిర్మల వాతావరణాన్ని కల్పించి గఫర్ ఖాన్, గాంధీజీ లేని లోటు తీర్చారు.

* * *

పరిస్థితుల ఆవేగంవల్ల సభలో వాదనలను తగ్గించుకోవలసివచ్చింది. పెద్దనాయకులకు మాత్రమే దలపుకొన్నది పూర్తిగా చెప్పటానికి అవకాశం కల్గింది. తక్కిన మామూలు జనం సకరణలు ప్రతిపాదించటంతో తృప్తిపడాల్సి వచ్చింది. మామూలు పద్ధతిమీదే అమాయకుల సవరణలు స్వీకరించకుండా నరికెయ్యడమే జరిగింది. అందరిబదులూ ఎక్కువమాట్లు నెహ్రూయే మాట్లాడాడు. వాదనకు వీలులేనప్పుడల్లా, కోపంతో నిష్ఠురంగా మాటూ చెయ్యిపిచటంతో, ప్రతికక్షులను జయించుకొచ్చేవాడు. ఆజాద్, కాంగ్రెసు వారంతా జాతీయంగా ఆలోచించి జాతీయంగానే ప్రవర్తించాలని ప్రకాశంగా ఆదేశించాడు. మానవకంగా చాలా క్లిష్టస్థితిలో ఉన్నట్లున్నాడు. అచ్యుతపట్వర్ధన్, వాదధోరణితోనే జన్మించిన వ్యక్తి. జయప్రకాశనాయక్ అణిచివ కొద్దీ భయంకరంగా తయారయేరకం. అశోకమెహతా దంబప్రచారా లొదులుకోటం మంచిది. వాదనకు తగ్గ తెలివితేటలు ఉండనే ఉన్నవి.

ఈ సమావేశాన్నంతనూ, పటేల్ తన "కత్తికి కత్తి" ఉపన్యాసంతో విజయవంతమొనర్చాడు. కాంగ్రెసువారికి బ్రిటన్‌తో వచ్చే పోరాటవిధానాన్నీ, సన్నాహంతో తయారౌతున్న రాజకీయ దుండగాల నుంచి రక్షించుకోవలసిన అవసరాన్నీ, బాగా గుర్తుకు తెచ్చాడు.

కృపాలానీ కొత్త కొత్త గౌరవస్థితుల నందుకొన్నాడు. సభా కార్యక్రమ మంతా నిపుణతితో నడుపుకొనివచ్చాడు. సవరణలకు పాకులాడేవాళ్ళని, తన హాస్యధోరణితోనూ, అనునయ పద్ధతులతోనూ కూడగట్టుకొనివచ్చాడు. తీర్మానాలు కూడా, ఒక్కటితప్ప, డొంకతిరుగుడుగా లేవు. వివిధపక్షాలూ కూడా సామరస్యాన్నే ప్రదర్శించాయి. నాయకులుకలుపుగోలుతనంతోనే ప్రవర్తించారు. కాలపరిమితి ఇంత అవసరమై అధ్యక్షుకోపన్యాసం చదవటం, మినహాయించినప్పుడు, తక్కిన తదంగాలుకూడా చాలామట్టుకు ఎందుకు తగ్గించలేదో నా కాశ్చర్యంగా ఉంది. మూడురోజులు కాలం వ్యయం చెయ్యటం కంటె రెండురోజుల సమావేశాలే అపేక్షించ తగ్గవి. కాంగ్రెస్‌ను మూడేళ్ళకొకసారి సమావేశపరచాలని ఒకసూచన బయలుదేరింది. ఈ సూచన అంగీకరిస్తే చాలా విచారకరమైన విషయమౌతుంది. దేశభద్రతా రక్షక స్థానంలో, పరిస్థితుల నెప్పటికప్పుడు పరిశీలించుకొనేందుకు కాంగ్రెస్ ఏటేటా సమావేశమై తీరాలి. కాంగ్రెసు అంతర్జాతీయ ప్రాముఖ్యం తెచ్చుకొంది. రాజకీయంగా భారతదేశ మెల్లాఉందో ఏటేటా ప్రపంచానికి తెలుపవలసిన అవసరముంది.

* * *

ఆజాద్ హింద్ ఫౌజు, ముఖ్యంగా రాణీ ఝాన్సీదళమూ, స్థావరం చిక్కించుకొన్నాయి. కాంగ్రెసు సమావేశాలకొస్తానన్న అనుభవం అంతటిలోనూ, ఇంత చక్కగా తర్ఫీదుపొంది ముచ్చటగా పని చేసిన వలంటీరుదళాన్ని నేను చూడలేదు. జై! పానవాజ్ కూజ్! మీరట్ సమావేశాని కొచ్చినవారిలో చాలామంది అభిప్రాయం ప్రకారం ఆజాద్ హింద్ ఫౌజు, సమయానికాదుకాని మొదటినుంచీ చివరిదాకా, మాంచిజలసాగా సన్నాహాలన్నింటినీ సమకూర్చింది. వాళ్ల కవాతు ప్రదర్శనాలూ యుద్ధతర్ఫీలూ చూడటానికి చాలా సంతోషాన్ని కలిగించాయి. మతకలహాలతో మునిగిఉన్న దేశానికి ఆజాద్ ఫౌజు తమ ఉత్సాహాన్నీ, ఆదేశాన్నీ అందించవలసినపని కుద్యుక్తులై వారున్నారు. సజీవుడైఉన్నా నిర్జీవుడైఉన్నా కూడా నేతాజీ సుభాస్‌బోసు తన సేవకు మహాఫలితమిట్లు లభించిందనే భావిస్తాడు.

* * *

రాజకీయంకాని ప్రదర్శనాలలో రెండుమాత్రమే గణతిచుకోదగ్గవి. పారీలాల్ శర్మ విగ్రహాన్ని నెహ్రూప్రతిష్ఠించటము, జీవితమంతా, కాంగ్రెసు అతిరథుల సంరోహంలో, పైకికాకుండా అణిగిపోయిన భారతీయమహామహులనికి, ఖాంతి ఆలస్యంగానైనా ఇప్పటికి న్యాయం జరపటమే అయింది. పురపాలక సంఘాలు కాంగ్రెసునాయకుల కర్పించిన పత్రాలు మీరట్ పౌరులకు చాలా సంతోషం గొలిపాయి. మతసామరస్యంమీద వారి కందిన పాఠాలను వారు ఆచరణలో పెట్టటం నయం.

సంయుక్తరాష్ట్రాలలో కవి సమ్మేళనాలు అతి విరివిగా జరుగుతాయి. కాంగ్రెసు పెండాల్ కాస్తశుభ్రశీతాగానే రాత్రిపూట ఈ సమ్మేళనాలు జరిగేవి. లక్షణ ప్రాముఖ్యంలేని పులుముడు కవిత్వమే ఎక్కువగా ఉండేది. కాని బోనుగ్రామంలో ఉన్నమంత్రమహిమతో, వేలకొలది జనాన్ని ఈ పాటలు దేశభక్తితో ఆవేశమొనర్చాయి. పాటలుపాడినవాళ్ళల్లో, చాలామంది స్త్రీలున్నారు. (కవుల చరిత్రలో స్థానం సంపాదించుకోగలరనే ఆశిద్దాం). దేశభక్తిని ప్రేరేపించే కవిత్వానికి ఎవరూ అడ్డుకట్టలేరు. షేక్స్పియర్ మహాకవి, తన చారిత్రాత్మకమైన నాటకాలతో నేటి యింగ్లాండును సృష్టించగలిగాడు. మన చారణులుకూడా తమ గీతాలతో, భారతదేశాని కావర్తమాన భవిష్యత్తులను కల్పిస్తారని ఆశిద్దాం.

మీరట్ కాంగ్రెస్ మహాసభ దృశ్యాలు



అమాత్యత్రయంతో మొదటగోష్ఠి

లండన్‌లో నాయకుల కార్యక్రమం

లండన్, నవంబరు 30: జైప్రాయి వేవెల్‌తో లండన్‌వచ్చి బ్రిటిషు మంత్రివర్గ సమావేశంలో పాల్గొనడానికి కాంగ్రెస్, లీగ్ ప్రతినిధులు నిర్ణయించినందుకు ఇక్కడి రాజకీయవర్గాలలో సంతృప్తి కనిపిస్తున్నదని రాయిటర్ రాజకీయ విలేఖరి ఫ్రేజర్ వైటన్ వ్రాస్తున్నాడు.

లండన్‌లో ఇట్టి సమావేశం జరిపినందువల్ల ప్రయోజన మేదీలేదనీ, అందువల్ల కాంగ్రెస్ పాల్గొనదనీ ఇటీవల నెహ్రూ సమాధానం చెప్పాడని తెలియగానే ఇక్కడ చాలామంది నిరుత్సాహపడ్డారు. అంతేగాదు; భారతదేశ ప్రధాన రాజకీయ పక్షమైన కాంగ్రెస్ పాల్గొనకపోతే, ఈ రౌండుటేబిల్ సభవల్ల ఉపయోగ మేమి టనికూడా ప్రశ్నించారు. భారత నాయకులు త్వరలోనే లండన్ రాబోతున్నందువల్లా, ఇక్కడ వారు ఆర్థికాలం వుండకపోయున్నందువల్లా, రౌండ్ టేబిల్ సభ ఏర్పాట్లన్నీ గబగబాజరిగిపోతున్నవి.

వైస్రాయి, పండిట్ నెహ్రూ, సర్దార్ బలదేవ్‌సింగ్, జిన్నా, లియాకత్ ఆలీఖాన్‌గారలు అమాత్యత్రయ సభ్యులైన పెథిక్ లారెన్స్, సర్ స్టాఫర్డ్ క్రిప్స్, ఏ. వి. అలెగ్జాండర్‌లతో ముఖ్యమైన సంభాషణలు సాగిస్తారు. ప్రధాని అట్లీకూడా కొన్ని సమావేశాలలో పాల్గొంటాడు. బ్రిటిషుమంత్రివర్గ సభ్యులందరూ ఈ సంభాషణల గమనాన్ని శ్రద్ధాసక్తులై పరికిస్తుంటారు.

పండిట్ నెహ్రూ ఆయన పరివారమూ పార్క్‌లేన్‌లోని డోర్చెస్టర్ హోటలులో బసచేస్తారు. సర్దార్ బలదేవ్‌సింగ్‌గారుకూడా ఇదేచోట వుంటారు. జిన్నా ఆయన సహచరులు మెఫెయిర్‌లోని క్లాండ్జి హోటెలులో వుంటారు.

కరాచీ విమానాశ్రయంకద్దకు డిసెంబరు 1-వ తేదీ ఉదయం మొట్టమొదట పండిట్ నెహ్రూ వచ్చాడు. సర్దార్ బలదేవ్‌సింగ్‌గారు నెహ్రూతో కలసివచ్చారు. తర్వాత లియాకత్ ఆలీఖాన్‌గారు నెహ్రూ బలదేవ్‌సింగ్‌గార లొచ్చిన కొంచంసేపటికి చేరారు. జిన్నా అందరికంటె ఆఖరున వచ్చాడు. ఉదయం 7 గంటలయే సరికల్లా వైస్రాయి వేవెల్ మామూలు 'సివిలియన్ డ్రెస్' లో విమానాశ్రయం వద్దవున్నాడు. నాయకులు విమానాశ్రయంకద్దకు చేరేసరికే వారివారి ఉద్యోగులు విమానంలో ఎక్కి కూచునివున్నారు. విమానం సరిగా ఉదయం 7½ గంటలకు బయలుదేరింది.

నాయకులవెంట లండన్ వెళ్లినవారు: జి. ఇ. బి. అబ్బెల్ (వైస్రాయి ప్రయివేటు సెక్రటరీ) మేజర్ మెకెంజీ (వైస్రాయి డిప్యూటీ మిలిటరీ సెక్రటరీ) హెచ్చిసి; పరిన్, ఐ. సి. ఎస్. ఎం. ఓ. మత్తయి (పండిత నెహ్రూ కార్యదర్శి) తార్లక్ సింగ్ ఐ. సి. ఎస్. (బలదేవ్‌సింగ్‌గారి కార్యదర్శి) కర్షిద్ (జిన్నాగారి కార్యదర్శి) ముంతాజ్ హుసాన్ (లియాకత్ ఆలీగారి అధికార కార్యదర్శి.)

భారతలక్ష్మి బ్యాంక్ లిమిటెడ్

మద్రాసు బ్రాంచి అరంభము

మద్రాసు, నవంబరు 30: భారతలక్ష్మి బ్యాంకు లిమిటెడ్ మద్రాసు బ్రాంచి ఆర్మీనియన్ వీధి నెం 15 రు (మొదటి అంతస్తు) నందు నేడు స్థాపింపబడినది. ఆంధ్రప్రముఖులు పలువురు ఆరంభోత్సవమునకు హాజరయిరి. బ్యాంకు మానేజింగ్ డైరెక్టరు శ్రీ భోగరాజు వేంకటరత్నంగారు పూజాదికములు జరిపి అతిథులను ఫలహారములతోను, చందన తాంబూలములతోను సత్కరించిరి. ఈ బ్రాంచి నేటినుంచి అన్నివిధములైన బ్యాంకింగు వ్యాపారములు చేయుచున్నది.

ఖరీ సూచన

(1 వ పేజీ తరువాయి)

హిందూస్థాన్ పాకిస్థానుగా దేశాన్ని విభాగించినందువల్ల అసలు సమస్య పరిష్కారము కాజాలదు. పాకిస్థానీలు యావద్భారతదేశాన్ని ముస్లిము చేయవలెనని సంకల్పము. ముస్లిమ్ లీగు సభ్యుడు న్నూ తాత్కాలిక ప్రభుత్వ సభ్యుడు న్నూ అయిన గజన్ఫర్ అలీ ఈ యానవన్నదని భారతీయులన్నూ బెదిరించినట్లు ఇస్లాము మతములో చేరవలెనని ఇటీవలనే చెప్పినాడు. తానున్న మహాదాలో ఈ విధముగా ఇస్లాము మతప్రచారము చేయడము తప్పని గజన్ఫర్ అలీకి తోచలేదు. ఆయన ముస్లిము లీగు అనుచరులున్నూ ఆ విషయాన్ని ఆక్షేపించలేదు. ఇది చాలా ఆశ్చర్యకరమైన విషయము. గజన్ఫర్ అలీ రాజపుత్ర వంశీయుడు. అందుకే ఆయన 'రాజా' అనే బిరుదు ఉండేది. ఇప్పుడా బిరుదును తీసివేసుకొన్నాడు. ఆయనవలెనే అతడు మతము లనూ మార్చినట్లయితే ఆహ్వానిస్తున్నాము.

నెహ్రూకు అట్లీ హామీ

[1-వ పేజీ తరువాయి]

చాలా శ్రద్ధగా ఆలోచించితిమి. బ్రిటిషు ప్రభుత్వమువారు మమ్ములను ఆహ్వానించినందుకు మేము వారికి కృతజ్ఞతా బద్ధులము. కాని ప్రస్తుత పరిస్థితులలో మేము లండనుకు రాజాలము. బ్రిటిషు ప్రభుత్వ ప్రతినిధు లెవరైనను భారత దేశానికి వచ్చినట్లయితే వారితో మేము సంభాషణల జరుపుటకు అంగీకరిస్తాము.

బ్రిటిషు రాయబార మంత్రులు భారతదేశానికి వచ్చిన తాటినుండియు జరిగిన అనేక వ్యవహార నిర్ణయములను తిరిగి పరిశీలనచేసి తర్జన భర్జన చేయుటకార్థరైయి ప్పుడీ లండనుసంభాషణలు ఉద్దేశింపబడినట్లుగా కన్పించగలరు. గత మే 16 వ తేదీని బ్రిటిషు రాయబారమంత్రులు చేసియుండిన ప్రకటనలో భవిష్యద్రాజ్యాంగవిధాన నిర్ణయమునకై సూచించిన పథకమును ముస్లీంలీగు ఆమోదించిన దనెడి స్పష్టమైన ఒప్పందముతోనే ముస్లిం లీగు పార్టీవారు తాత్కాలిక ప్రభుత్వములో సభ్యులుగా చేరుట కంగీకరించిరి. మరొక భావంతో వారు తాత్కాలిక ప్రభుత్వంలో చేరజాలరు. కాని, ముస్లిం లీగుపార్టీ ఇప్పుడు రాజ్యాంగపరిత్సభలో పాల్గొనజాలమని స్పష్టముగా ప్రకటించిరి. డిసెంబరు 9 తేదీని రాజ్యాంగ పరిత్సభను సమావేశపరచి ప్రారంభించుటకు నిర్ణయించితిమి. ఈ నిర్ణయము చాలా ముఖ్యమైన అంశముగా మేము పరిగణిస్తున్నాము. ఆ విషయము మీకు కూడా తెలియును. ఇప్పుడు మమ్ములను లండనుకు రావలసినదిగా ఆహ్వానించుటను బట్టి మీకుగా, బ్రిటిష్ రాయబార మంత్రుల ప్రకటన మూలంగాను తాత్కాలికప్రభుత్వ వర్గము ఏర్పాటు ఆగుటవల్లను స్థిరనిర్ధారణ పరిస్కారమైనయత్తు వ్యవహార సమస్యను పునఃపరిశీలన చేయుటకు పూనుకొనుచున్నట్లుగా కన్పించుచున్నది. స్థిరనిర్ణయములైన అంశములను తిరిగి చర్చించుటకు ప్రయత్నిస్తున్నారనే భావము ప్రజలలో కలిగినయెడల ఫలిత పర్యవసానములు చాలా దారుణముగా నుండగలవు.

వ్యవహార సమస్యలన్నియు స్థిరనిర్ధారణగా పరిష్కరింపబడినవనే విషయమును నొక్కి వక్కాణించుట ప్రజాక్షేమార్థము అవసరము. ఆ కారణముచేతనే రాజ్యాంగ పరిషత్తును ఏ తేదీని ప్రారంభించుటకు నిర్ణయింపబడెనో ఆ తేదీని దానిని తప్పకుండా ప్రారంభించ వలెననే పట్టుదలతో మేము ఉన్నాము. రాజ్యాంగ పరిషత్తుకు సభ్యులు ఎన్నుకోబడిన కొన్ని నూతనములయనంతరమే యీ తేదీ నిర్ణయింప బడింది. ఆ విషయమును మీరు గమనించవలెను. ఇటువంటి సందర్భములలో యీ రాజ్యాంగపరిషత్తును తిరిగి వాయిదా వేసేయెడల, యీ రాజ్యాంగ పరిషత్ప్రథకమే పూర్తిగా పరిత్యజించ బడుట సంభవించ వచ్చును. వ్యవహారములన్నియు అస్థిరమైన అనిశ్చితావస్థలోనికి వచ్చిన. వనే భావము సర్వత్ర వ్యాపించగలదు. ఆట్టిభావము కలుగుట హానికరమగు కాదు. మీరు మిక్కిలి ప్రస్తుత పరిస్థితులో అటువంటిభావము అనేక విధములైన దౌర్జన్య ప్రచారమును ప్రోత్సహించగలదు.

ఇట్టి స్థితిలో ఒక్కక్షణమైనను మేము స్వదేశమును విడిచి వచ్చుట కష్టసాధ్యము. అదేన్నీగాక, ఇంకా రెండు వారాలలో సమావేశము కానున్న రాజ్యాంగ పరిషత్తుకు మేమందరమును సిద్ధముకావలసియున్నది. ఇప్పుడు మేము బయలుదేరి వెళ్లినప్పటికీ అందువల్ల ఏదైనా లభించే సత్ఫలయోజన మున్నయెడల, యీ చిక్కు లున్నప్పటికీ, మేము బయలుదేరి వచ్చేవాళ్లమే. కాని యిప్పుడు మేము భారతదేశమును విడిచి బయలుదేరి రావడంవల్ల, బ్రిటిషు రాయబారమంత్రుల పథకమును ముస్లీంలీగు ప్రేరేపణ మూలంగా పూర్తిగా పరిత్యజింప బడుననియు లేదా చాలావరకు మార్పుచేయబడు ననియు, అందుకు మేము సహకారుల మగుదుమనియు అర్థముచేసికోవలసి యున్నదని మాకు గట్టినమ్మక మేర్పడినది. అట్టిది జరిగెనయెడల, ముస్లీంలీగుయొక్క ధిక్కారమున నున్నూ, వారు ప్రేరేపించిన దౌర్జన్యముల నున్నూ లొంగినట్లగును. అందువల్ల చాలా దారుణమైన ఫలిత పర్యవసానములు కలుగగలవు. కాబట్టి యీ అవరకు అంగీకరింపబడి నిర్ధారణకాబడిన వ్యవహార పథకము యథావిధిగా జరిపించబడుననియు, వ్యవహారధోరణి అనిశ్చిన్నముగ సాగింపబడుననియు ప్రప్రథమముగా నిశ్చయము కావలెను. ఈ విషయమై చాలా అనుమానము ప్రబలియున్నది. దీనిని మరింత వృద్ధిచేసినయెడల యావత్తు వ్యవహార పథకము భగ్నము కాగలదు. దానిస్థానే మరొక పథకమును నిర్ణయించుట బహుకష్టసాధ్యమగును. కనుక యిట్టి పరిస్థితిలో లండనుకు బయలుదేరలాలు కాని, అవసరమేర్పడినప్పుడెల్లను, భారతదేశములోనే బ్రిటిషుప్రభుత్వ ప్రతినిధులతో కలిసి సంప్రతించుటకు మేము సంసిద్ధులమైయున్నాము. ఇప్పుడు మేము ఇంగ్లాండుకువచ్చి స్వల్పకాలం అక్కడ మకాముచేసినందువల్ల లభించే సత్ఫలితమేమీ ఉండదు. మీదుమిక్కిలి పర్యవసానము తద్భిన్నముగా నుండవచ్చును. కనుక, మీ ద్వారా మాకు అందజేయబడిన బ్రిటిషుప్రభుత్వమువారి ఆహ్వానమును మేము స్వీకరింపజాలనందుకు చింతించుచున్నాము. ఈ ఉత్తరములోని విషయములను మీరు బ్రిటిషు ప్రభుత్వమువారికి తెలియ చేసెదరని నమ్ముదున్నాను. ఇట్లు,

మీ విశ్వాసపాత్రుడు,

(సం) జవహరిలాలు నెహ్రూ.

నవంబరు 27 తేదీనిట్టి ఇండియా కార్యదర్శి వద్దనుంచి వైస్రాయికి యీ క్రింది తంతివార్త అందినది.

బ్రిటిష్ ప్రధానమంత్రి పంపిన యీ సందేశమును మీరు జవహరిలాలు నెహ్రూగారికి దయచేసి అందజేయవలెను.

భారతదేశ వ్యవహారముల పనిమీద నేను నా సహచరులైన యితర బ్రిటిషు మంత్రులను యీ సంవత్సరంలోనే మూడు మాసాలకు పైగా ఇంగ్లాండు విడిచి భారతదేశములోనే గడిపియుంటిమి. అందువల్ల ఇప్పుడు నేను, నా సహచరమంత్రులు తిరిగి ఇండియాకు రావడం సాధ్యంకాదు. కనుక, మీరే ఒకసారి లండనుకు విచ్చేయుటకు అంగీకరిస్తారని ఆశించుచున్నాను. డిసెంబరు 9 తేదీని రాజ్యాంగపరిషత్తు జయప్రదంగా కొనసాగేటట్లుగా బందోబస్తు చేయడానికే మన పరస్పరసంభాషణ లిప్పుడుద్దేశింపబడినవి. రాజ్యాంగపరిషత్తు సమావేశము అయితీరవలెననే నిర్ణయమునుమాని బ్రిటిష్ రాయబారమంత్రులు సూచించిన వ్యవహార పథకమునుగాని వదులుకోవలెననే ఉద్దేశం ఎంతమాత్రమూ లేదు. ఈ కార్యక్రమాలపట్ల సర్వంగా జరిగేటట్లు చేయవలెనను సంకల్పముతోనే మేము మిమ్ములను మీ సహచరులను లండనుకు ఆహ్వానించితిమిగాని, ఆ వ్యవహారపథకమును విసర్జించుటకుగాని మార్చుటకుగాని మేము సంకల్పించి మిమ్ములను ఆహ్వానించుటలేదు. ఇదివరలో ఇండియాకు వచ్చియుండిన బ్రిటిషు రాయబారమంత్రులు ముగ్గురున్నూ వ్యష్టిగానూ సమష్టిగానూ మీరిక్కడికి యీ తరుణంలో తప్పక రావలెనని కోరిరి. భారతదేశములో ఇంకా మరికొన్ని అసంగళ చర్యలు జరుగక పూర్వమే యావత్తు పరిస్థితులను మనము చర్చించుకోవలెనని వారు కోరిరి. భారతదేశ స్వాతంత్ర్యమునెడి పరమావధిని చేరుటకై జరుగవలసిన వ్యవహార కార్యక్రమము సత్వరంగా సౌష్ఠవంగా కొనసాగునట్లు చేయుటకై మీరు యీ విధంగా మాకు తోడ్పడవలెనని కోరుచున్నాము.

ఇట్టి సంకల్ప లక్ష్యమునే భారతీయులతోబాటు మేమున్నూ మనస్ఫూర్తిగా స్వీకరించుచున్నాము.

నవంబరు 28 తేదీని ఇండియా కార్యదర్శికి వైస్రాయి యీక్రింది తంతివార్తను పంపెను:-

ఈ క్రిందిరీతిగా పండిత జవహరిలాలు గారి సందేశమును బ్రిటిషు ప్రధానమంత్రికి దయచేసి అందజేయవలెను.

డిసెంబరు 9 తేదీయందును అనంతరమున్నూ జరిగెడి రాజ్యాంగపరిషత్తు సక్రమంగా జయప్రదంగా జరిగేటట్లు కట్టుదిట్టము చేయవలెనని మీరు కోరుచున్నందుకు ప్రశంసించుచున్నాను. మీరు పంపిన సందేశమునకు మీకు కృతజ్ఞుడను. రాజ్యాంగపరిషత్తు డిసెంబరు 9 తేదీని తప్పకుండా సమావేశము కావలెనని మేమందరము ఆతురత జెందుచున్నాము. ఆ సభ నెరవేర్చవలసిన వ్యవహారమును సౌష్ఠవంగా నిర్వహించుటకు పని సాధించవలెననికూడా కోరుచున్నాము. ఈ సంకల్ప మీడేరుటకు మా శక్తికొలది కృషి చేస్తాము తదితరుల సహకారముతో కృషి చేస్తాము. బ్రిటిషు రాయబారమంత్రులు నూచించిన పథకమును మేము సర్వసమగ్రముగా అంగీకరిస్తున్నాము. ఈ విషయమునే ఇదివరలోకూడా మేము పలుమార్లు నొక్కి వక్కాణించి యుంటిమి. ఆ పథకములోని కొన్ని మరుతు నిబంధనలను అన్వయించుటలో మా అభిప్రాయమును బ్రిటిషు రాయబార మంత్రులకు ఇదివరలో స్పష్టీకరించియుంటిమి. అట్టి అభిప్రాయ పద్ధతితోనే మేము తదాదిగా వ్యవహారం సాగించుచున్నాము. ఏ సందర్భములో నైనను పదరు పథకములోని మరుతు నిబంధనలకు విశేషార్థములు చెప్పబడేయెడల, ఆ వివాద విషయము ఫెడరలు కోర్టువారికి నివేదించదమగును. ఫెడరల్ కోర్టువారి తీర్పు నిర్ణయమును మేము శిరసావహిస్తాము. ఈ విషయమును మీకిదివరలో మనవి చేసియున్నాము. నిన్నటిదినము బ్రిటిషు ప్రభుత్వవర్గము వారు పార్లమెంటుసభలో చేసిన ప్రకటనలనుబట్టి చూడగా, మరత్తు నిబంధనల అర్థ నిర్వచన వ్యత్యాస విషయమై మాత్రమే యిప్పుడు సమాలోచన జరుగవలసి యున్నట్లుగా కన్పించుచున్నది. ఈ విషయములో మా అభిప్రాయము స్పష్టీకరింప బడియే యున్నది. ఈ అభిప్రాయ పద్ధతికి మేము కట్టుబడి యున్నాము. ఈ అభిప్రాయ పద్ధతిని మేము మార్చుకొనజాలము. ఈ అభిప్రాయ పద్ధతిని మేము మార్చుకొనుటను మాకు అధికారంలేదు. కనుక, యీ వ్యవహార విషయమును గూర్చి చర్చించే నిమిత్తము మేము లండనుకు రావడం అనవసరం. రాజ్యాంగ పరిషత్తు సమావేశం కాగానే సభా కార్యక్రమ నియమములను గూర్చి చర్చింపబడును. కమిటీలను ఏర్పాటు చేయడమగును. ఉత్తరోత్తరా జరుగవలసిన వ్యవహార చర్యలలో అర్థ నిర్వచన వ్యత్యాసం కలిగే యెడల ఎట్లా పరిష్కరించుకోవలెననే అంశము యీ సమావేశములో చర్చకు రాదు. కనుక, యీ ప్రథమ సమావేశానికి సభ్యులందరూ హాజరై సభలో పాల్గొని తోడ్పడుట సులభసాధ్యమైన విషయము. ఒకవేళ ఏ విషయములోనైనను పరస్పరాంగీకారము ఏర్పడకపోయినట్లయితే, అట్టివివాదాంశమునుఆవశ్యకమైతే ఫెడరలుకోర్టుకునివేదించవచ్చును.

ఈ ప్రథమ సమావేశము త్వరగానే ముగియగలదు గనుక, అవసరమైతే యీ సమావేశానంతరము మేము లండనుకు రావడం ఎక్కువసౌకర్యంగా ఉంటుంది. అప్పుడు మన మెక్కువ వ్యవధిగా మాట్లాడుకోవచ్చును.

ఈ సందర్భకారణముల వలనున్నూ, ప్రస్తుతము భారతదేశమును విడిచి మేము రావడం కష్టసాధ్యముగా, నుండుటవల్లనున్నూ మే మిప్పుడు లండనుకు వచ్చుటవల్ల అక్కడకుకలుగవచ్చే ప్రయోజన మేమీ లేదని మా అభిప్రాయం. ఈ సందర్భ పరిస్థితులన్నీ యిట్లా ఉన్నప్పటికీ, ఏవైనా ఇంకా యితర వ్యవహారములను మాట్లాడుటకై మమ్ములను రావలసినదిగా మీరు కోరితేయెడల, వీలుచేసికొని రావడానికి మేము ప్రయత్నిస్తాం. కాని, రాజ్యాంగ పరిషత్తుకు సకాలంలో హాజరగుటకై మేము డిసెంబరు 9 తేదీనాటికి మేముతిరిగి ఇక్కడకుచేరవలసియున్నది.

నవంబరు 28: తేదీని ఇండియా కార్యదర్శికద్దనుండి యీ క్రిందితంతివార్త వైస్రాయికి అందినది.

"మీ తంతివార్త అందినది. బ్రిటిషు ప్రధానమంత్రియిచ్చిన యీ జవాబును దయచేసి పండిట్ నెహ్రూగారికి అందజేయవలెను.

"మీ తంతివార్తను నేను కృతజ్ఞుడను. కాంగ్రెసుయొక్క అభిప్రాయ పద్ధతిని గూర్చి మీరుచెప్పిన విషయములను నేను గమనించాను. అయినప్పటికీ, రాజ్యాంగ పరిషత్తు సమావేశం

బద్దల నొప్పులనుండి సత్వర విముక్తి

ఆ నొప్పులను వెంటనే తరిమివేయుము. కొన్నిరుక్కలు జామా ఆయిల్ రాచి రుద్దితే మెటుపంటి నొప్పి అయినా మాయమగును. ఈ అద్భుత చికిత్సను ఒకసారి చూడుడు.

జామా ఆయిల్

అమర్‌చంద్ రోచాచంద్

హోల్ సేల్ కెమిస్టులు డ్రగ్గిస్టులు,

95, నైనియప్పనాయకవీధి పి. టి. మదరాసు, 3.

మంచి ఆరోగ్యమునకు ఇదిగో మార్గము.

పోషణ లోపమువల్ల, వ్యాధులను నిరోధించు శక్తి తగ్గును. ఎదిగెదు – బిద్దల ఆరోగ్యమును చెరచును. ఎదిగినవారి జీవసత్వములను నీల్చివేయుము.

వాటర్బరీస్ కాంపౌండులోని ద్రవ్యములు సరియైన చేరికగలవి. ఇవి పోషణ లేమిచే కలుగు అసర్దములను తొలగించును.

వాటర్బరీస్ కాంపౌండు వ్యాధిని నిరోధించుట కవసరమైన జీవసత్వములను నిర్మించును. భోజనము తరువాత దీనిని తీసికొన్న యెడల బలహీనత తొలగి పోవును. స్వయం రక్షణకు శరీరమును దృఢపరచును.

మీ కుటుంబపు ఆరోగ్యమును కాపాడుము. నేటి నుండియే వారికి వాటర్బరీస్ మొదలు పెట్టుము.

వాటర్బరీస్ కాంపౌండు

మిమ్ము దృఢముగా నుంచును.

J47

ఎన్నో మైళ్ళ పోగలిగిన జైంట్ టైరులకు గుర్తు డన్‌లప్

★ ఎన్నో మైళ్ల పోగలవు—ఎందుపల్ల, ననగా, ప్రతి టైరు "డ్యూరోకార్డు".

ఉపయోగించి తయారు చేయబడినది

—ఇది చాలా శక్తివంతమైన టైరు దారము

DR 279 TG

లండన్ సమావేశం

కాంగ్రెస్ వైఖరి

[ఆంధ్రపత్రిక విలేఖరి]

న్యూఢిల్లీ, నవంబరు 29: మునింటీగ్ పత్రిక 'డాన్', బ్రిటిషు కాన్సర్వేటివ్ పత్రిక 'టైమ్స్' లండన్ సమావేశంగురించి చేసిన వ్యాఖ్యలు కారణంగా కాంగ్రెస్ వారికి కొన్ని సందేహాలు కలిగినవి. భారత రాజకీయపక్షాలకు ఏకాభిప్రాయం కుదరనప్పుడు సామాన్యన్యాయం జరుగగలందులకు భారతైక్యతను వదులుకొనక తప్పదని, లండన్ టైమ్స్‌పత్రిక బ్రిటిషు ప్రభుత్వానికి ఒక హెచ్చరిక చేసింది.

ఈ ఉదయం 'డాన్' పత్రిక లీగ్ రాయబారవర్గం లండన్ ప్రయాణం ఉద్దేశాన్ని వెల్లడించింది. మే 16 వ తేదీ ప్రకటనాంశముల అన్వయంవిషయంలో న్యాయశాస్త్ర ప్రవీణుల అభిప్రాయాన్ని తెలుసుకోవడానికి లీగ్ ప్రతినిధులు లండను వెళ్ళడంలేదనీ, తమ లక్ష్యం అయిన పాకిస్తాన్‌ను సాధించడానికే వెళుతూ ఉన్నారనీ 'డాన్' పత్రిక వ్రాసింది.

నిగతజీని అయిన "యూనియను సెంటరు" పథకాన్ని సమాధిచేసివేయడమే ఉత్తమం అని బ్రిటిషు ప్రభుత్వానికి సలహాఇస్తూ డాన్ పత్రిక నాలుగైదు రోజులక్రితం ఒక సంపాదకీయం వ్రాసింది బ్రిటిషు ప్రభుత్వం తిరిగి రాయబారాలు సరికొత్త పద్ధతిని ప్రారంభిస్తే లండన్ వెళ్లడానికి తనకు అభ్యంతరంలేదని లీగడబొంబాయిలో జిన్నాగారు చేసిన ప్రకటనకు అనుగుణంగా ఉంది ఈ 'డాన్' సంపాదకీయం.

ఈవిధంగాచూస్తే బ్రిటిషు ప్రధాని లండన్ సమావేశంగురించి పండిట్ నెహ్రూకు ఇచ్చిన హామీలకూ లండన్ సమావేశం గురించి జిన్నాగారు అనుకొన్నదానికీ చాలా తేడా కనిపిస్తుంది.

విధీకరణ మొదటిదశలో ఐచ్ఛికమా? నిర్బంధమా? అన్న విషయంలో విధీకరణ నిమిత్తమే లండన్ సమావేశం ఏర్పాటు అయిందనీ, మే 16 తేదీ ప్రకటనకు లోబడే చర్చలు జరుగుతవనీ కాంగ్రెసుకు అట్లీ హామీ ఇచ్చాడు. కాని లీగ్‌వారి అనేదేమిటీ అంటే, మే 16 తే ప్రకటన రద్దయిందనీ పాకిస్తాన్ ప్రాతిపదికగా తిరిగి సంప్రతింపులు ఆరంభంనుంచీ జరుగుతవనీ.

లీగ్ వారు కూడా పూచీ పడితేతప్ప బ్రిటిషువారి హామీలకు ఏమివిలువ ఉండదని కాంగ్రెస్ వారంటున్నారు. ముస్లిలీగ్ స్థిరపరిష్కారాన్ని ఆమోదించినట్లు వైస్రాయి హామీ ఇస్తే లీగ్ అంగీకరించలేదు జిన్నాగారు గట్టు బయటపెట్టారు. కనుక బ్రిటిషు ప్రభుత్వం ఏహామీలు ఇచ్చినా ముస్లిలీగ్ అధ్యక్షుడు వ్రాతమూలకంగా వాటికి కట్టుబడి ఉంటానని తెలియజేయాలని కాంగ్రెస్ వారు కోరుతూ ఉన్నారు. వైస్రాయి లండన్ సమావేశంగురించి మాజువాణీగా చెప్పినవాటికీ, అట్లీ ఇచ్చిన హామీలకూ కట్టుబడి ఉంటానని జిన్నాగారు మాటలతోగాక, స్పష్టంగా, వ్రాసి ఇవ్వాలని కాంగ్రెసువారు పట్టుదలగా ఉన్నారు.

రేషనింగ్ సలహా సంఘాలకున్న అధికారాలేమిటి?

అధికారులకు కర్నూలు సంఘం వారి ప్రశ్న

కర్నూలు, నవంబరు 26: ఈ పట్టణ రేషనింగు సలహా సంఘంవారు నిన్నను సమావేశమై తమకున్న అధికారాలేమిటో తెలపవలసిందని అధికారులను కోరుతూ ఒక తీర్మానం చేశారు.

ఇటీవలకొచ్చిందంటే, ఈ సంఘం వారు లోగడ, హోటళ్ళకు ఇచ్చే చక్కెర కోటాను సగానికి తగ్గించివేశారు. దానిమీద జిల్లా కలెక్టరుగారు అది అన్యాయమనీ, కోటా ఎక్కువచేయాలనీ సంఘానికి ఒక ఉత్తరం వ్రాశారు. నిన్నటి సమావేశంలో ఈ ఉత్తరం మీద చాలాచర్చ జరిగింది. పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి వై. రామచంద్రయ్యగారు పట్నానికి ప్రత్యేకం ఇచ్చిన 250 బస్తాలలో కలెక్టరుగారు తమమట్టుకు కూడా 10 బస్తాలూ, తాసీల్దారుగారు తమ మట్టుకు తాము 5 బస్తాలూ ప్రత్యేకించుకొని, మిగిలిన వాటిలో కూడా 'హోటళ్లకు ఇంత ఇవ్వాలి, మిఠాయిదుకాణాలకింత ఇవ్వాలి' అని ఆజ్ఞాపిస్తూ ఉత్తరం వ్రాయడం, ఆ ప్రకారం సంఘంవారు తీర్మానాలు చేయడం జరిగేట్లయితే ఈ సంఘాల ప్రయోజనం ఏమున్నదనీ, కలెక్టరుగారే స్వయంగా అంతా తమ ఇష్టానుసారం చేసుకోవచ్చునని తెలిపి సమావేశంలో నుంచి వెళ్లిపోయారు.

తర్వాత, హనుమాన్ కో ఆపరేటివ్ స్టోర్సువారు కలెక్టరుగారి ఉత్తరపు ప్రకారం మెట్టధాన్యాహారములు తీసుకొనేవారికిచ్చే చక్కెర కోటాను సగానికి తగ్గించిన విషయమై చర్చించి పూర్వపు కోటా ప్రకారం ఇవ్వాలని తీర్మానించారు. (స్వ. వి.)

లక్నో విద్యార్థుల సమావేశం

అలీ జహీర్ ప్రసంగం

లక్నో, నవంబరు 29: "భారతదేశానికి నేడు పూర్ణస్వాతంత్ర్యం ప్రాప్తించనని విషమదశ వాటిల్లింది. అయినప్పటికీ భారతదేశం అనతికాలంలోనే సంపూర్ణ స్వతంత్రదేశం కాగలదని విశ్వసిస్తున్నాను. అని మాజీ శాసనశాసనసభ్యుడు అలీ జహీర్ నేడు బట్లర్ హాస్టల్‌లో జరిగిన లక్నో విశ్వవిద్యాలయ విద్యార్థుల సమావేశంలో ఈ పన్యాసిస్తూ చెప్పాడు.

"ముందు ముందు మన కింకా ఏమి కష్టాలు వ్రాసి పెట్టి ఉన్నదో మనము ఎరుగము. కాని భారతీయ నాయకులు లండన్ వెళ్లడం ఇదే ఆఖరి పర్యాయం కావాలని నేను భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఒక వేళ మళ్లీ ఇంగ్లండు వెళ్లవలసి వచ్చినా ఈసారి స్వతంత్ర భారతదేశ ప్రభుత్వ నాయకుడుగా వెళ్లాలని ఆశిస్తున్నాను.

బ్రిటిష్ ప్రభుత్వం మే 16 వ తేదీన చేసిన ప్రకటనలో భారతీయులకు సంపూర్ణమైన స్వయం పరిపాలనాధికారం ఉన్నదని అంగీకరించింది.

భారతదేశం స్వతంత్రమైనందువల్ల నెత్తిన పడే బాధ్యతలను విద్యార్థులు స్వయంగా నిర్వహించడానికి సంసిద్ధంగా ఉండాలి. రానున్న నూతన యుగంలో విద్యార్థులైన మీరు దేశమందు నవీన భావాలను; నూతన చైతన్యాన్ని అవతరింప జేయాలి. కాని ఒకవేళ భారతదేశ దాస్య విముక్తికై మరో పోరాటమే తప్పని సరిఅయినట్లయితే, విద్యార్థులు తొక్కవలసిన మార్గం వేరు. విద్యార్థులప్పుడు చదువుకు కూడా స్వస్తి చెప్పి, పరాయివారి చేరుల్లోంచి అధికారమును హస్తగతం చేసుకోడానికే తమ యావత్తు శక్తి యుక్తులను వినియోగించాలి.

విద్యార్థులు ఓర్మి అలవరుచుకోవాలి. రాజకీయ సమస్యలను గురించి విద్యార్థుల శేషైనా అభిప్రాయ భేదాలుంటే ఉండ ఉండవచ్చును, కాని అవి వ్యక్తిగతమైన వైమనస్యాలకు దారి తీయకూడదు. బెంగాలు, బీహారు, యు పి. లో కొన్ని ప్రాంతాలలోనూ జరుగుతున్న అమానుషచర్యలు చూచి మనం సిగ్గుతో తలవాల్చుకోవలసి వస్తున్నది." పాకిస్థాన్‌కై జరుపుతున్న ఆందోళనను విమర్శిస్తూ, జహీర్ ఇలా అన్నాడు:-ఇటీవల, జనాభా సంబంధి చేయవలసినదే కొత్త నినాదం ఒకటి బయలుదేరి దీనికు కేలం తర్కదృష్ట్యా అయితే ఈ వాదం సమర్థనీయమే కావచ్చును. కాని ఇది ఆచరణ సాధ్యమా కాదా అనే విషయం కూడా ఆలోచించవలసియున్నది.

మద్రాసు రాష్ట్రానికి చెందిన ఒక ముస్లింను ఆమాంతంగా తీసుకొనివెళ్లి సకిపుద్ధ రాష్ట్ర ముస్లింలలో పడవేస్తే, ముస్లిం అయినంత మాత్రాన ఆతడు ముక్కుమొహం ఎరుగని ఈ కొత్త వారితో కలిసి సుఖంగా జీవించగలడా? పాకిస్థాన్ కూ ఇస్లాంమతానికీ సంబంధంలేదు. రాజకీయ స్వలాభాపేక్షతోనే లీగు పాకిస్థాన్ కోసం ఆందోళన చేస్తున్నది. ఇటువంటి ఉద్దేశ్యం లేకపోయినట్లయితే లీగు దేశంలో రెండు కేంద్ర ప్రభుత్వాలు స్థాపించాలని అడిగి ఉండేదికాదు. పాకిస్థాన్ వచ్చినా రాకపోయినా చివరకు మనమందరమూ భారతదేశంలో సహోదరులవలె అన్యోన్యంగా జీవించక తప్పదు."

తెనాలితాలూకా ఆహార సంఘం

తెనాలి, నవంబర్ 27: ఈ తాలూకా ఆహారసంఘానికి ఈ దిగువవారు సభ్యులుగా ఎన్నికఅయారు: పసుపులేటి కృష్ణమూర్తి, కస్నెగంటి సూర్యనారాయణమూర్తి చౌదరి, పిల్లుట్ల సీతారామశాస్త్రి, లంకిరెడ్డి సుబ్బారెడ్డి, నాగళ్ళ శివరామయ్య, కాసరనేని ఆంకినీడు, గాజులరామకృష్ణయ్య, జేనాభక్తుని రాఘవయ్య, కాపూరు సీతారామయ్య, గాదె నాగభూషణరెడ్డి, మారిశెట్టి నరసింహారావు, ఎం. హనుమంతరావు గార్లు.

పట్టణసంఘ సమావేశం

తెనాలిపట్టణ ఆహారసంఘం సభ్యులు సమావేశమై రావి సత్యనారాయణ చౌదరిగారిని అధ్యక్షుడుగా ఎన్నుకొన్నారు. స్వ. వి.

సంస్కరణలను బహిష్కరించాలి

హైదరాబాద్ (దక్కన్) నవంబరు 26: నిజాం ప్రభుత్వం ప్రవేశపెట్టదలిచిన రాజ్యాంగ సంస్కరణలను బహిష్కరించాలనీ, కాంగ్రెసు కార్యక్రమం కట్టదిట్టంగా జరపాలనీ మొన్నటి బొలారంలో జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో తీర్మానం, కల్లూరి బసవరాజు, హనుమగ్రీవాచార్యులు, ఆకుల రాజయ్యగుప్త, యాల్లాప్రగడ సీతారామరెడ్డిగార్లు ఉద్బోధించారు. డా॥ రామకృష్ణారావు గారు అధ్యక్షత వహించారు.

బళ్లారి మద్యపాన నిషేధ వర్కర్ల సమావేశము

ప్రజల బాధ్యతనుగురించి పెద్దల హెచ్చరిక

బళ్లారి, నవంబరు 27: బళ్లారిజిల్లా మద్యపాననిషేధ వర్కర్ల సమావేశము ఈ మధ్య బెల్‌దోనా భీమరావుగారి అధ్యక్షతను జరిగింది. జిల్లానుండి పలువురు వర్కర్లుకచ్చారు. జిల్లాప్రొహిబిషన్ డిప్యూటీ ఆఫీసరు ఏ. ఎల్. పి. రాయ్‌గారు ఇతర ఉద్యోగులు హాజరైనారు. బళ్లారి పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు ఏ. వీరాస్వామిగారు నిషేధచట్టం సరిగా అమలు జరగాలంటే ప్రజలు అధికారులతో అన్నివిధాల సహకారం చేయాలన్నారు. సోందూరు సంస్థానంలో మద్యపాన నిషేధము లేకపోబట్టిన్నీ, ఆ సంస్థానం జిల్లామధ్యను వుండబట్టిన్నీ నిషేధము అమలుజరపడం కష్టతరమవుతోందన్నారు. సోందూరులో ఇదివరకు నెలకు 70 గ్యాలన్లు అమ్ముడూ వుండేవారని, యీనాడు దినానికి 100 గ్యాలన్లు అమ్ముకున్నారనీ ఆ ఆదాయం వదులుకొనుట సంస్థానాధిపతికి ఇష్టములేదనీ, గ్యాలనుకు కనీసము 15 రూ ఆదాయము వారికి వస్తూవున్నదనీ, ఆ సంస్థాన ప్రధాని కాంగ్రెసువాదిగావుండి యీలాగు చేయడం బాగుండలేదనీ అన్నారు. సరిహద్దుల్లో ఆఫీసర్లు, వర్కర్లు తీవ్రంగా కృషి చేయాలన్నారు.

తరువాత ఎ. ఎల్. పి. రాయ్ గారు పుస్యసిస్తూ, ప్రభుత్వఉద్యోగంలోవుండి ప్రజాసేవచేసే అవకాశం తమకు కలిగినందుకు సంతోషం వెల్లడించారు. దాదాపు 15 కోట్లప్రజల్లో 1 కోటిమంది త్రాగేవాండ్లు వున్నారనీ వీరికి సానుభూతి పరులు 4 కోట్లమంది వున్నారనీ, ప్రొహిబిషన్ ఆఫీసర్లు మాత్రం 2 వేల మందేవున్నారనీ, అందువల్లనే నిషేధచట్టం సక్రమంగా జరగాలంటే ప్రతియొక్క దేశభక్తుడు తానే ఒక ప్రొహిబిషన్ ఆఫీసరు అనుకోవాలనీ, అన్నారు. చట్టం అమల్లోవచ్చాక బళ్లారిలో ముఖ్యమైన 4 తండాలలో వంశపరంపరంగా జట్టీ చేస్తూవున్న లంబాడీలనద్దరు జిల్లాకలెక్టరు సూపరింటెండెంటు, తాసీల్దారు సి. టి. ఆక్టు నుండి వాండ్లను తొలగిస్తామనీ, నీటి వసతులు, విద్యావిషయక సదుపాయాలూ, కట్టెలను వారిదగ్గరనే కొంటామనీ, వచ్చచెప్పి కృషిచేయగా, వాళ్లు త్రాగడము, బట్టిసారాయి చేయడము మానుకోవడమే కాక తమలో చట్టాన్ని అతిక్రమించేవారిని పట్టి ఇస్తున్నారనీ వైగా వెల్లం ఇంటికి 1 శేరు ప్రకారం లేవను చేయండి అని అడిగారని అన్నారు. కావున నిషేధచట్టం సక్రమమైన మార్గంలో నిదానంగా మంచిఫలితాలిస్తుందన్నారు. వర్కర్లు వారివారి అభిప్రాయాలు వెలిపుచ్చారు. శ్రీ బి. భీమరావుగారు 1937 చట్టానికి 11 నిషేధప్రాంతంలో తాగి వున్నవానికి అనే సవరణ చేస్తే బాగుండునని తెలిపారు. (ఒ. వి.)

ఏలూరు మోటారు వర్కర్ల సమ్మె నోటీసు

ఏలూరు, నవంబరు 27: గత రాత్రి శ్రీ కొస్పల సత్యనారాయణగారి అధ్యక్షతను జరిగిన ఏలూరు డివిజను మోటారు ఎంప్లాయీస్ జనరల్ బాడీ మీటింగులో, ఈ డివిజనులోని బస్సు యజమానులు, గత ఆగస్టు 10 తేదీన వారికీ, వర్కర్లకూ జరిగిన ఒడంబడికను పూర్తిగా అమలుజరిపి, అన్యాయంగా పనిలోనుండి తీసివేసిన వర్కర్లందరినీ తిరిగి పనిలో పెట్టుకొనవిచో డిసెంబరు 12 వ తేదీ నుండి సమ్మె చేయుటకు నిశ్చయించి ఆ ప్రకారం నోటీసులు యిచ్చుటకు నిర్ణయించారు. ఈ యూనియనును మద్రాసు మోటారు వర్కర్ల అభివృద్ధి నిమిత్తం ఫెడరేషను వారు తలపెట్టే కార్యక్రమాలన్నిటికి సహకారం చేస్తామనీ తీర్మానించారు.

శ్రీ చుండి జగన్నాథం, కొనే రామమోహనరావు గార్లను అధ్యక్షు ఉపాధ్యక్షులుగా ఎన్నుకొన్నారు. స్వ. వి.

తోట్లవల్లివారి సమ్మె

ఈ పూరిలోని 12 తోళ్ళ పాకల్లో పని చేస్తున్న సుమారు 500 మంది పనివాండ్లు నిన్న ఉదయం సమ్మెకాశారు. ఈ నెల 23 వ తారీకు ఉదయం, పనివాళ్ళు మెచ్చు జీతాలు పని - కానాలని యజమానులకు తెలియచేశారట. యజమానులు పనివాబల కోరికను నిరాకరించడమే కారణంగా, ఈ ఉదయం, కొత్తతోళ్ళను పనుకుకు పెయడం నిలిపివేశారట. దా మీద కార్మికులు సమ్మెచేశారు. (స్వ. వి.)

పట్టణ వార్తలు

రాయపురం ఆంజనేయనగరములో ఆంధ్రులకు ఎలిమెంటరీ ప్రత్యేక పాఠశాల కార్పొరేషనువారు వచ్చేవారం తెరచెదరు.

డా॥ మోదరం నాయుడుగారు కార్పొరేషను వర్కుల కమిటీ అధ్యక్షులుగ ఎన్నుకోబడిరి.

జొన్నలు

తెల్ల జొన్నలు, పచ్చ జొన్నలు, పజ్జలు ఆహారధాన్యాలలో కంట్రోలు సరకుగనే ప్రభుత్వంవారు నిర్ణయించిరి.

ఇండ్లకై కార్పొరేషను ఋణం

మదరాసులో ఇండ్లు కట్టించి అద్దెలకిచ్చుటకై కార్పొరేషనువారికి ప్రభుత్వంవారు 25,31,000 ఋణం ఒసంగిరి.

హిందూమత ప్రచారం

దేవస్థానములందు నియమింపబడు హిందూమత ప్రచారకులను ఎక్కువచేయుటకును, హిందూమత బోధనసూచిన గ్రంథాలను ఎక్కువ ప్రచురించుటకును మత శాఖ మంత్రి కోటిరెడ్డిగారు తలపెట్టిరి.

బిచ్చగాండ్రకు పని

ఆరోగ్యవంతులను బిచ్చగాండ్రచే బలవంతంగా కర్మాగారాలలో పని చేయించుటకు ప్రభుత్వోద్యోగులకు అధికారం యిచ్చుటకు ఒక చట్టమును ప్రభుత్వంవారు జనవరిలో శాసనసభయందు చర్చకు తేనున్నారు.

మునిసిపలు అధ్యక్షుల సభ

చన్నరాష్ట్రపు మునిసిపలు సంఘాధ్యక్షులు సుమారు 20 మంది శుక్రవారంనాడు సెంటుమేరీహాలులో మ. ఇస్మాయిల్ ఎం. ఎల్. ఏ. గారి అధ్యక్షతను సమావేశమై మునిసిపలు పథకాలను రద్దుచేసి స్పెషలాఫీసరులను తిరిగి ఎన్నికలు జరిగే రకు నియమించే ప్రభుత్వచర్య న్యాయ విరుద్ధంగాను ప్రజాప్రతినిధి ప్రభుత్వ సాంప్రదాయానికి విరుద్ధంగా నుందనియు, క్రొత్త సంఘాలు ఎన్నుకొనబడేవరకు ఇప్పుడున్న సంఘాలనే కొనసాగనివ్వాలనియు కోరుచు తీర్మానించిరి. మేయరు టి. సుందరరావునాయుడుగారు సభ ప్రారంభోపన్యాసము నొసంగిరి.

తాటిబెల్లం ధర

తిరుచినాపల్లి మొదలగు స్థలాలలో దొరుకు తాటిబెల్లం ధరను ప్రభుత్వము త్వరలో నిర్ణయించనున్నది.

బరంపురం ఆంధ్రనాయకుని గౌరవార్థం విందు

బరంపురం ఆంధ్ర నాయకుడు శ్రీ సి. వామనమూర్తిగారి గౌరవార్థము సమ్మిళిత దల సుబ్బారావుగారు మొన్న సాయింత్రము తేనీటివిందు చేశారు. శ్రీ పాటిబండ అప్పారావుగారు అధ్యక్షత వహించారు.

వామనమూర్తిగారు ఉత్కల రాష్ట్రంలో ఆంధ్రులుపడే యిబ్బందులను పదస్థుల మనస్సులు కరిగేటట్లు వర్ణించారు. ఒరిస్సాప్రభుత్వము ఆంధ్రులపైన పగబూనినట్లు ఆంధ్రులకు చదువుకొనేందుకు పాఠశాలలు లేకుండా, చదువుకొన్నవారికి ఉద్యోగాలు లేకుండా యెన్ని కట్టుదిట్టములు చేయాలో అన్నీ చేస్తున్నదన్నారు. రాష్ట్రేతరాంధ్రులు కోరేది మీధనము కాదనీ, మీ నైతిక సహాయమనీ నొక్కివక్కాణించారు.

మల్లెల శ్రీరామమూర్తి, కుమ్మల సీతారామమూర్తి, పాటిబండ అప్పారావు, యస్. యస్. శర్మ, శిష్టు కాంభోజ్లు గార్లు ఉపన్యసించారు. స్వ. వి.

తూ. గో. జిల్లాలో సహకార సంఘాల స్థాపనా యత్నం

కాకినాడ, నవంబరు 25: తూర్పుగోదావరిజిల్లా డెల్టా తాలూకాలలోనూ, పిఠాపురం తాలూకాలో కొన్నిచోట్ల ఉత్పత్తి, వినియోగదారుల సహకార సంఘాలు 55 ఏర్పాటుచేయడానికి ప్రయత్నాలు ప్రారంభమయినాయి. ఈ జిల్లా ఆహారపు గ్యాంధ్రాపనోద్యోగిగా నియమితుడయిన కె. యస్ మీనన్ గారు మొన్ననే పదవిస్వీకరించారు. అధికార అనధికారుల సహాయంతో ఒక్కొక్క సంఘానికి రూ 4 లక్షల చొప్పున మూలనిధి సేకరిస్తారనీ, డిసెంబరు మూడవవారంనుంచీ ఈ సంఘాలు పని ప్రారంభించవచ్చుననీ తెలుస్తున్నది. (స్వ. వి.)

కాకినాడ సరస్వతీగాన సభ భవననిర్మాణ ప్రయత్నం

కాకినాడ, నవంబరు 27: ఈ పట్టణంలోని శ్రీ సరస్వతీగాన సభవారు తమ పాపకులైన కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి నాయుడుగారి పేరున ఒక భవనం నిర్మించడానికి, సంగీతపాఠశాలను పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తున్నారు. ఇందుకు బలమైన నిధి విషయంలో సంగీతామానలతో డ్యాటను కోరుకున్నారు.

ఆర్గస్ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్., బొంబాయి.

ఐరన్ ఫౌండర్లుగను, మెకానికల్ ఇంజనీర్లుగను, వ్యవసాయపు పరికరములను ఇతర యంత్ర పరికరములను తయారుచేయువారుగను వ్యాపారముచేయు నుద్దేశముతోను, ప్రత్యేకించి కోయంబత్తూరునందు శ్రీ జి. డి. నాయుడుగారికి చెందియున్న యు. ఎం. ఎస్. సెంట్రల్ వర్క్సును ఆస్తులతోను, గుడ్‌విల్‌తోను అక్వయిరుచేయు నుద్దేశముతోను ఈ కంపెనీ స్థాపింపబడినది.

ఈ కంపెనీయొక్క అనుమతి పొందిన మూలధనము రు. 50 లక్షలు షేరు 1 కి రు 100 ల చొప్పున, 12,500 ల 4½% (పన్నులేని) క్యుములేటివ్ ప్రిఫరెన్సు షేరుగను, 12,500 ల సాధారణ షేర్లుగను 25,000 ల తరగతి నిర్ణయింపని షేర్లుగను విభజింపబడినది. ఇప్పుడు జారీచేయుచున్న మూలధనము రు. 25 లక్షలు. ఈ మొత్తము షేరు 1 కి రు 100 ల చొప్పున 12,500 ల 4½% (పన్నులేని) క్యుములేటివ్ ప్రిఫరెన్సు షేర్లుగను, 12,500 ల సాధారణ షేర్లుగను విభజింపబడినది. ఇందునుంచి శ్రీ జి. డి. నాయుడుగారికిని, డైరెక్టరులకును, వారి స్నేహితులకును ఇవ్వనున్న షేర్లుపోను 5000 ల ప్రిఫరెన్సు షేర్లును, 5000 ల సాధారణ షేర్లును ఇప్పుడు ప్రజలకు ఇవ్వబడుచున్నవి. వీటికి షేరు 1 కి దరఖాస్తుతో రు 50 లును, అల్లాటుమెంటు అయినప్పుడు రు. 50 లును చెల్లించవలెను.

ఈ కంపెనీవారు తీసికొనవున్న యు యం. యస్. సెంట్రల్ వర్క్సు ఇప్పటికి చాలశాలముగ పేరుతలపెట్టిన వాణిజ్యమిక యంత్ర, పరికరముల ఉత్పత్తి వ్యాపారమును విస్తారముగ సాగించుచు భారతదేశమున చాల పేరుపొంది సర్వసౌకర్యములు కలిగియున్నది యుద్ధానంతర పారిశ్రామిక పురోభివృద్ధి ప్రణాళికల నవసరించి డ్రిల్ స్టీల్ మొదలగు దేశమంతటను విద్యుచ్ఛక్తి అభివృద్ధి చేయబడుచున్నది. ఇందుచే ఏర్పడుగిరాకీకి తగు సప్లయిలు చేయుటకు యు. ఎం. ఎస్. సెంట్రల్ వర్క్సువంటివి అవసరమగును. కంపెనీ తలపెట్టిన వివిధ వ్యాపారములలో విడిభాగములు విశేషానుభవముకలిసి యం. పత్రిక గారు అను జర్మన్ నిపుణులు, ఒకరవ్యన్ నిపుణులు, ఒక జెకోస్లావేకియన్ నిపుణులు ఈ కంపెనీవారు నియమించారు.

ఈ కంపెనీ డైరెక్టర్లందరును వ్యాపార ప్రపంచమున హేమాహేమీలు. శ్రీ శివప్రసాద్ హీరాలాల్ దాకర్ గారు వాల్టెక్ ఇన్సూరెన్సు కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు. వీరు శేఠ్ హిమతాలాల్ శాలిదాస్ మెహతా గారును మానేజింగ్ ఏజంటయిన పెట్రోక్రసీ (ఇండియా) లిమిటెడ్ సభ్యులు, ఆధునిక వ్యాపారసంస్థలనేకము స్థాపించి జయప్రదముగా నిర్వహించుచున్నవారు. ఈ కంపెనీ గురించి పూర్తి వివరములను తెల్పు ప్రకటన 30-11-46 తేదీ ఆంధ్రపత్రికలో వెలువడినది. పుష్కలమైన మూలధనముతోను, నిష్ణాతులైన మూలధనముతోను స్థాపింపబడిన విశిష్ట జాతీయసంస్థ ఆర్గస్ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్.

ప్రకటన

కొల్లిపరలో మా ఆంధ్ర దినపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతి మాసపత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు శ్రీ. పి. రాఘవరాజు స్థానే సుగ్గుల వెంకటరత్నంగారిని 1-12-46 నుండి మా న్యూస్ వెండరుగా నియమించినాము

మేనేజరు.

Why Doctors Approve it Destroys Germs

SAIGAL THE GUM SOLUTION

చిగుళ్ళనుండి నెత్తురుకారుట

పళ్ళమీద అను దంతవ్యాధికి ప్రారంభ చిహ్నము చీముబట్టు, నీరుపూట, దుర్వాసన, చిరచిరలు పద్దుకనుబట్టి నోటి దింపుడు. చీముపట్టి క్రిములు [illegible] తలనొప్పి, కడుపునొప్పి, [illegible] బలహీనత మున్నగు జబ్బులు కలుగజేయును. సైగాల్ గమ్ సొల్యూషన్ పండ్లచిగుళ్ళకు సుగంధద్రవ్యాలతో వైద్యశాస్త్రరీతి తయారు చేయబడినది. ఉపయోగించిన శాస్త్రీయ [illegible] 2/-

ఉప్పా అండ్ కో, మదరాసు

తెలుగు

ఆంధ్ర విశ్వవిద్యాలయము

రాష్ట్రములోని యూనివర్సిటీ కాలేజీలలో, సెకండరీ గ్రేడు ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో (?) ఉంచు తీసివేయు కోర్టులకు వ్రాయవలసిన పుస్తకములు మేము కొయ్యలంజో మధ్యన అనువాదములన్నవి వారికి లభించు ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్ట్రారుగారికి వ్రాయుచున్నాము. 1946 సం॥ కి సంబంధించి 9-వ నెలలో వారము మధ్యాహ్నము 12 గంటలకు పీఠాధిపతి వారి ఒక రూపాయి కొప్పు కల్లించి, పెద్దాపురం, స్పెషల్ కేసులు మన్నన్న రిజిస్ట్రారుగారిముందు వ్రాయబడును.

అమ్మకము

క్రింది సైజులలో మంచి మోటారు టైరులు టోకుగాను, చిల్లరగాను అమ్మబడును.

సైజులు: 32 × 6, 700 × 20, 1050 × 16, 900 × 16, 900 × 13.

దిగుమతిదారికి వ్రాయుడు.

తణికై మురుగన్ & కో.,
నెం. 31. తంబుచెట్టి వీధి,
జి. టి., మద్రాసు.

PHYNAZOL



The Ideal
SOLID DISINFECTANT

మెడికల్ కంపెనీలన్నిటిలో దొరకును.

¼ పౌను డబ్బీ	ఉ 1/12/-	ఒక్కటికి
1 పౌను ..	.. 3/4/-	..
5 పౌన్లు ..	.. 15/8/-	..
10 పౌన్లు ..	.. 30/8/-	..
50 పౌన్లు ..	.. 3/-	పౌను ఒకటికి.

3 పౌన్లు టిన్నులో రి. డి. టి. గూడ దొరకును
టన్ను 1 కి పెం. రూ. 2-8-0.
వివరములకు:

INDIA WATERPROOFING & DYEING WORKS
60/2, DHARAMTALA STREET, CALCUTTA
PHONE: CAL. 445 TELEGRAM: TEXOLOVING

డిస్ట్రిబ్యూటర్సు:—(1) మైసూర్ అండ్ కూర్గు మెసర్సు రమలాల్ అండ్ కో., మైసూరు.
(2) మలబార్, కొచ్చిన్, తిరువనూరు.
కోయంబత్తూరు, నైనాడు నీలగిరుల జిల్లాలు, మెసర్సు టి. వేన్సు & కో. లిమిటెడ్, కోయంబత్తూరు.

మీరు గత 40 ఏండ్లనుండి సేవ చేయుచున్నది

సేవనల్
ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్
3, కాన్సిలీ హౌస్ స్ట్రీటు, కలకత్తా.

మదరాసు బ్రాంచి: సేవనల్ ఇన్‌షూరెన్సు బిల్డింగు, 362, చైనా బజారు రోడ్డు, ఎస్ప్లనేడ్
సబ్ ఆఫీసులు: బెంగుళూరు మరియు మధుర.

కొత్త తరహా పిలిం 'మంగళసూత్రం'

కొత్తగా విడుదల అయిన తెలుగు ఫిలిం 'మంగళసూత్రం' కొత్త తరహాలో తయారయింది. ప్రభాకర్ ప్రొడక్షన్స్ వారు ప్రస్తుత ప్రయత్నంలోనే ఇలాంటి ఫిలిం తీయడం ప్రశంసనీయం. చెన్నపట్నంలో చూసిన దానినిబట్టి సాధన సంపత్తి సమృద్ధిగా గల స్టూడియోలో సమర్థులయిన టెక్నీషియన్ల సాయంతో తీసిన ఈ ఫిలిం ఇంతవరకూ వచ్చిన తెలుగు ఫిల్ము లన్నిటికంటే ఉత్తమంగానూ, హాలీవుడ్ ఫిల్ములతో సమతూకంగానూ ఉండేటట్లు చేయడానికి పండితులు కృషి చేయవలసి వుంటుంది.

కథను ఎన్నుకొనడంలో దానిని ప్రదర్శించడంలో హాలీవుడ్ ఫిల్ము పోకడ ఈ ఫిల్ములో కనిపిస్తోంది. సంగ్రహంగా కథ ఇది: లలిత అనే పంతులమ్మ పోయిన ఉద్యోగం విషయమై పై అధికారులతో మాట్లాడేందుకూ, మనోహర్ అనే యువకుడు కొత్తగా అయినవుద్యోగంలో చేరేందుకూ చెన్నపట్నం వస్తారు. యాదాలాపంగా ఒకరి కొకరు తారసిల్లుతారు. ఉండడానికి బసలు చెరుకుకొనే ప్రయత్నంలో మళ్ళీ మళ్ళీ తారసిల్లుతారు. పట్నంలో ప్రస్తుతస్థితి గతులనుబట్టి ఎంత వెదికినా తగ దాము కొనే నెలవు కొరకదు. ఆ రాత్రి ఒకగోడు పక్క చప్పాయిత కాలం గడుపుతారు. మర్నాడు ఒక హోటలులో సామాన్లు పడవేసి పనులు చూసుకోవడానికి వెడతారు. అధికారి ఊళ్ళో లేనందువల్ల లలిత 15 రోజులు ఆగవలసి వస్తుంది. ఉభయులకూ ఇళ్లుగానీ, గదులుగానీ కావలసి వస్తాయి. ప్రయత్నిస్తారు. ఎట్టకేలకు ఒక ఇల్లు కనిపిస్తుంది. అయితే అది భార్యాభర్తలున్న కుటుంబానికిగాని ఇవ్వరు. మనోహర్ ఈ సంగతి లలితకు చెప్తాడు. తప్పనిసరి కనక ఉభయులూ భార్యాభర్తలుగా నటిస్తూ అందులో ఉండాలని సలహా ఇస్తాడు. లలితమందు సంకోచించి, పేరుమార్గంలేక ఈ బాంధవ్యం కేవలం 'వ్యవహార సరళి' లోనే వుండాలనే మరతు మీద ఒప్పుకొంటుంది. అయితే ప్రవేశించిన తర్వాత ఇరుకుపాటును వారి మూలంగా మనోహర్ లలితకు శాలికట్టడం జరుగుతుంది. తర్వాత పై అధికారి రావడం, లలిత తన ఉద్యోగం పోయిందేమోనని తేల్చుకోవడం జరుగుతుంది. తల్లిలేని తండ్రీ, అన్నెమూ పున్నెమూ ఎరుగని తల్లీ, ఇద్దరూ, తమ్ముడూ వీరందరినీ పోషించవలెట్లాగా అని లలితకు దిగులు కలగడం, ఇంటిలో ఒక ఫిల్ము కంపెనీవారు ఆమెను సినిమాలో నాయికభూమికనిరించమని కోరడం ఆమె మొదట ఒప్పుకోక మనోహర్ హితబోధతో, తల్లిదండ్రుల పోషణ బాధ్యతను గుర్తించి ఒప్పుకోవడం జరుగుతుంది. ఇంతవరకు లలితా మనోహర్‌ల భార్యాభర్తల బాంధవ్యం 'వ్యవహార సరళి' గానే వుంటుంది. ఈ కొత్త ఉద్యోగం రావడం వల్లనే కొత్తగా బంగళాలోకి బసమార్చిన లలిత ఆనాటితో ఆమెంగళసూత్రం పని తీరిపోయిందని మనోహర్‌తో చెప్పి దానిని తీసివేసి స్టూడియోకి వెళ్లుతుంది. ఈఘటన మనోహర్ మనస్సును కలచివేస్తుంది. పరిచయం, స్నేహం, సహవాసంవల్ల తనలో కలిగిన మార్పు ఆమెకు అస్వారసం అవగతమౌతుంది. ఆతనికోసం ఎంతో వెదుకుతుంది. కనిపించక దురపిల్లుతుంది. తర్వాత మనోహర్ ఒక డిస్ట్రిబ్యూటింగు కంపెనీలో మేనేజరుగా చేరడం, ఆకంపెనీవారు లలిత నటిస్తున్న ఫిలిం కంపెనీవారికి పెట్టుబడి పెట్టడం ఆ సందర్భంలో, ఆఫిలిం షూటింగు ఆఖరు రోజున మళ్ళీ మనోహర్ లలితా తారసిల్లడం, అప్పుడు లలిత తన అపచారాన్ని మన్నించి మంగళసూత్రం మళ్ళీ కట్టవలసిందని మనోహర్‌ను కోరడం జరగుతుంది.



'మంగళసూత్రం'లో ప్రభాకరరావు, లక్ష్మీరాజ్యం, తులసి.

ప్రదర్శనం

ఈ కథను ప్రదర్శించడంలో కొత్త తరహా ఏమిటంటే మందు ఆఖరుఘట్టాన్ని చూసి, అది ఎందుకు తటస్థపడిందో కథానాయిక చెప్పినట్లుగా కథనంతా చూపడం. పోతే ఈ కథలో ఈ రోజుల్లో పట్నంలో ఇళ్లు దొరక్క పడే ఇబ్బందులూ, కొత్త సంసారాలలో వచ్చే చిరాకులూ, నేటి తెలుగుఫిలిం పరిశ్రమలో కులకాంతులు పాల్గొనడానికి అనువుగాని పరిస్థితులూ, కొన్ని పత్రికల అసంబద్ధపు వ్రాతలల్ల అట్లాచేరిన కుటుంబాలలో కలిగే కల్లోలాలూ చక్కగా పొదగబడినాయి. డైరెక్టరూ ప్రొడ్యూసరూ ఆయా ఘట్టాలను తీసేముందు ఇంకొంచెం ఆలోచనచేసి, వాస్తవికతను పాటించినట్లయితే నూ, రచయిత సంభాషణలను ఇంకొంచెం తరణిపట్టి, బరువుగా వ్రాసివుంటేనూ, ఫిలిం పరిశ్రమను గురించి, పత్రికలను గురించి వివరణ చేయడంలో కేవలం వాచ్యం కాకుండా కొంచెం వ్యంగ్యం ఉపయోగించి వున్నట్లయితేనూ, ఎడిటరు కొన్ని అనవసర ఘట్టాలు (ఉదా. తమిళ హిందీ పాటలున్న ఘట్టం) తొలగించడం, మరికొన్ని ఘట్టాలను (ఉదా. నాయికానాయకులు చెట్టామీద గడిపిన రాత్రి ఘట్టం) కుదించడం, టైటిల్స్ చూపడం త్వరగా తెమిలేటట్లు కత్తించడం చేసినట్లయితేనూ, పాటలు వ్రాయడానికీ, మ్యూజిక్ డైరెక్టరుగానూ కొంచెమైతా సంగీత ధోరణిన్నూ వారికి కంపెనీవారు పెట్టుకొన్నట్లయితేనూ ఈ ఫిలిం ఎంతో బిగితో, చాలా రంజీచేది.

ఈ ఫిలిం విషయములో మరొక విశేషమేమిటంటే, నాయకధూమికగా రించిన లక్ష్మీరాజ్యం, ఒకటి రెండు చిన్న వేషాలు వేసిన వారూ తప్ప మిగతా నటీనటులందరూ కొత్తవారే. అయినా ఉన్నంతలో నేర్పుగా నటించారు. నాయక భూమికనిర్వహించిన ప్రభాకరరావుగారు 'విలన్' గా బాగా పనికి వస్తారనిపించింది. వారి కనుముక్కుతీరూ, తలకట్టూ, శరీరం, శారీరం అన్నీ ఆమాదిరి భూమికలకు పనికి వస్తాయి. కాని ఈ ఫిల్ములో వారు వేసిన వేషానికి కాదు. లలితతండ్రి వేషంవేసిన సుబ్బారావుగారు చాలా బాగా నటించారు. సరళ వేషంవేసిన తులసి చక్కగా వుంది. మంచి భవిష్యత్తున్న దనిపించుకొన్నది లక్ష్మీరాజ్యం డైరెక్టరు ఉపయోగించుకో గలిగినంతవరకూ తన నయిపుణ్యాన్ని నిద్దాగా ప్రదర్శించింది ఆ నటించిన్లో నృత్యఘట్టం కత్తిరిస్తే మంచిది.

మొత్తం మీద ఫిలిం కొత్త తరహాలో, ప్రశంసనీయంగా ఉన్నది.

—మ. స. శర్మ.

ఫిలిం ప్రొడ్యూసర్లకు సెన్సార్ బోర్డు హితవు

భారతదేశం స్వాతంత్ర్యపోరాట ప్రాంగణంలోఉన్న ఈ తరుణంలో ఫిలింపరిశ్రమద్వారా జరుగవలసిన కృషి చాలా వున్నదనీ, ప్రొడ్యూసర్లు ధనార్జనే ప్రధానంగా పెట్టుకోక దేశపురోభివృద్ధికి తోడ్పడే ఫిల్ములు ఉత్తమంగా తీయాలనీ ప్రఖ్యాత ప్రొడ్యూసరు, డైరెక్టరు, సాన్సార్ బోర్డు ప్రొడ్యూసర్లకు హితవు చెప్పారు.

సాన్సార్ బోర్డు, ఆయనభార్య మోహాబ్ ఈమధ్య చెన్నపట్నం వచ్చారు. వెల్లింగ్టన్‌లో మోడీ తీసిన 'ఏక్ దిన్ కా సుల్తాన్' అనేఫిలిం రెండుమాసాల పై చిలుకునుంచీ ప్రదర్శితమౌతున్నది. వెల్లింగ్టన్ థియేటరువారు ఏ రిజర్వుగానీ స్టేజి మీదికి రప్పించి ప్రేక్షకులకు చూపించి, ఫిలింపరిశ్రమకు ఆశన చేసిన సేవలను ఉద్గడించారు. దానికి జవాబుగా మోడీ ప్రొడ్యూసర్లకు ఉద్దేశించి పై హితవు చెప్పారు.

"ప్రేమజ్యోతి"

విక్టరీ థియేటర్స్ లిమిటెడ్ అనే కొత్త ఫిలిం కంపెనీవారు 'ప్రేమ జ్యోతి' అనే తెలుగుఫిలిం తీయబోతున్నారు. ఈ మధ్యనే ప్రగతీ స్టూడియోస్‌లో మహర్షి బుర్రకథ సాంబమూర్తిగారి అధ్యక్షతలోను ప్రారంభోత్సవం జరిగింది. ఈ ఫిలిములో శ్రీ సి. నారాయణరావు, మిస్ వరలక్ష్మి ప్రధానభూమికలు నిర్వహిస్తారు. బి. వరహాలరాజుగారు డైరెక్టుచేస్తారు.

దక్షిణభారత సినీపనివారల సంఘం

దక్షిణభారత సినీపనివారలసంఘం ఈ సంవత్సరం మేలో ఏర్పాటైంది. కార్యాలయం చెన్నపట్నం, టంకశాలవీధిలో 1/21 నెంబరు ఇంట్లో ఉంది. ఈ సంఘానికి అధ్యక్షుడు ఎ ఆర్. వి. ఆచార్, కార్యదర్శి పి. జి. శరణ్యం. నవంబరు 11-వ తేదీనాటికి ఈ సంఘసభ్యులసంఖ్య 679. మొన్న 24-వ తేదీ ఈ సంఘం వారు సికందరాబాదులో ఒక శాఖను ప్రారంభించారు.

నగరంలో సినిమాలు

సన్—'మారిదాస్'
సాగర్—'పాలిమార్'
వెల్లింగ్టన్—'ఏక్ దిన్ కా సుల్తాన్'
స్టార్—'వత్తన్'
ప్రభాత్—'వాల్మీకి'
బ్రాడ్వే—'కిస్మత్'
సెలెక్టు—'సఫర్'
సరస్వతి—'మహామాయ'
Casino—'Zieg Feld Follies'
Kinemacentral—'Captain America'
Midland—'The Big Noise'
Minerva—'Frenchman's Creek'
New Elphinstone—'Badman's Territory'
New Globe—'Caesar and Cleapatra'
Roxy—'Lost'

జయశ్రీ అందచందాలు అమెరికన్లకు కౌతుకం

ఆటూపాటా, అందంచందం, హాయలూ, హోయలూ అన్నీ అమరిన ఏకైకభారతీయ సినిమాతార జయశ్రీ. ఇతరులలో అఖిల భారతాన్ని ఆకర్షించి అలరించింది. ఈ నాడు ఈమెను అమెరికాలో చూస్తున్న పత్రికా రచయితలూ ఫిలిం విమర్శకులూ కూడా ఆదేమాదిరిగా ఆమె అందాలే అమిత మోజుపడి పోతున్నారు.

ఆమె అందచందాలను గురించీ ఆలంకరణం గురించీ ఆలవాటవుగురించీ చిత్రవిచిత్రంగా పొంగిపోతూ పత్రికలలో వ్రాస్తున్నారు.

ఒక రచయిత్రి ఆమెను గురించి 'తాజ్‌మహల్ మాదిరిగా తేజోవంతంగా వున్నది' అని వ్రాసింది. ఆమెగాజులు ఇంద్రధనుస్సువలె సప్తవర్ణాలతో మురిసి మున్నాయనీ వజ్రవైడూర్యాలు చెక్కిన బంగారు నగట్టూ ఆమె పెదవులపై నిరంతరం చిందులతొక్కే చిరునగవూ మనోహరంగా ఉన్నాయనీ ఆరచయిత్రి వ్రాసింది.

పత్రికా రచయితలతో ఒకసారి గోష్ఠి చేస్తున్నప్పుడు జయశ్రీ బంగారు తపుకం చుట్టుగల చీరా, అదేమాదిరి జాకెట్టు ధరించి వున్నదట. ముఖాన కొట్టవచ్చేటట్టు కుంకుమబొట్టు పెట్టుకొని పాపిడి శేఖమీద రత్నాలహారం అమర్చుకొన్నదట. కుడిచేతి ఆయిదు వేళ్లకూ రకరకాల రత్నఉంగరాలు పెట్టుకొన్నదట.

జయశ్రీ ప్రతిరోజూ ప్రాతఃకాలం పది హేను నిమిషాలు కసరత్ చేసుందనీ, సిగిరెట్లు కాల్చదనీ మద్యంగానీ, కాఫీగానీ తాగదనీ, కేశాలంకరణం వగైరా స్వయంగానే చేసుకొంటుందనీ ఆమె నోటనే వింటున్నప్పుడు అరచయిత్రులు అత్యంత ఆశ్చర్యమూ, కౌతుకమూ కనపరిచారట.

జయశ్రీ భర్త డైరెక్టరు శాంతారాం ఒకపత్రికా విలేకరితో మాట్లాడుతూ, అమెరికన్లకు భారతీయుల నిజజీవితం, నాగరకతా తాను తీసిన ఫిల్ములద్వారా చూపించి, భారతీయులంటే వారికున్న దురభిప్రాయాలూ, దుర్భావులూ తొలగించే నిమిత్తమే తాము అమెరికావచ్చినట్లు చెప్పాడట.

ఫస్ట్ డాక్టర్ చంద్రశేఖరంగారి ప్రదర్శనాలు

హైదరాబాద్ (డక్కన్) నవంబరు 23: ఫస్ట్ డాక్టర్ అని ప్రఖ్యాతిగాంచిన వి. చంద్రశేఖరంగారు ఈమధ్య ఈనగరంలో పలుచోట్ల ఏకపాత్రాభినయంచేసి ప్రేక్షకులను ప్రమోదపరిచారు. రాజా ధర్మకరన్ బహదూర్‌గారు ఆస్ట్రేలియా పారిశ్రామిక ప్రతినిధివర్గానికి విందుచేసిన సందర్భంలో గాంధి, నెహ్రూ, మాలవ్యాగార్ల వేషాలు వేసి ప్రేక్షకులకు దిగ్భ్రమ కలిగించారు. (స్వ. వి.)

ఆంధ్రాభ్యుదయోత్సవాలు

బెజవాడ, నవంబరు 27: ఆంధ్రరాష్ట్రజాతీయ విజ్ఞాన పరిషత్తు కార్యదర్శి మల్లెల శ్రీరామమూర్తిగారు ఈ దిగువ విజ్ఞప్తి చేస్తున్నారు: లాగడ ప్రకటించినట్లు డిశంబరు మొదటి వారములో ఆంధ్రావని యందంతటా ఆంధ్రాభ్యుదయోత్సవములు జరుపవలెనని కోరుచున్నాము. కార్యక్రమము నాలుగు రోజులు జరుపవలెనని పరిషత్తు వారి సంకల్పము. మొదటి రోజున ఆంధ్రరాష్ట్ర సాధనను గురించీ - రెండవ రోజు ఆంధ్ర సాహిత్యము కళలను గురించీ - మూడవ రోజున ఆంధ్రుల చారిత్రకములను గురించీ - నాల్గవ రోజున వైజ్ఞానికములను గురించీ సభలు జరిపి ప్రముఖులచే ఉపన్యాసము లిప్పించవలెను.

ఆంధ్రావనిలోనున్న జిల్లాలలో నూ నైజాం రాష్ట్రములోనూ యిట్టి ఉత్సవములు జరుప ప్రార్థన.

ఈ కార్యక్రమము నాలుగు రోజులూ జరుపుట డిశంబరు 9 వ తేదీలోగా ముగించి, రాజ్యాంగ పరిషత్తు సమావేశము జాబితికి ఆంధ్రరాష్ట్రాని కాక్రమణము పట్ల ఆంధ్రులకుగల గాఢదీక్షను స్పష్టపరచవలెను. సభలవివరములు కన్వీనరకు తెలుపవలెను.

బిడ్డలకు రక్షణ

బిడ్డలకు కడుపులో నుదుసుడమనుబాధ, కూలు, పేగులు పట్టుకొనిపోవుటకలిగి బాధచే ఏడ్చునప్పుడు చాలామంది తల్లులకు ఏమియు తోచక ఆందోళనపడుదురు. కాని ఆందోళన కవసర మేమి? డాక్టర్లు చెప్పునట్లుగా బిడ్డలకు కలిగేసాధారణపు జబ్బు లన్నింటికి దివ్యౌషధమైన ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియాను Phillips' Milk of Magnesia వాడుడు. అది బిడ్డ కడుపులో పేరుకొని కలిగించుచున్న బాధపోగొట్టి ఆమ్లము (Acid) సమపరచి కడుపు శుభ్రపరిచి సురక్షితముగా బాధ నంతటిని వెంటనే తొలగించును.

ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా Phillips' Milk of Magnesia బిడ్డ యొక్క పేగులను మెల్లగా కదిపి పదార్థ విరేచనములతో కడుపును శుభ్రపరిచి నూతనమైన ఆరోగ్యమును ప్రసాదించును.

ఈసారి బిడ్డ బాధచే పోరుపెట్టి యేడ్చిన ఒకటిలేక రెండు టీస్పూనుల ఫిలిప్సు మిల్కు-ఆఫ్ మెగ్నీషియాను Phillips' Milk of Magnesia యిమ్ము. వెంటనే బాధ అంతాపోయి బిడ్డ యెట్లు హాయిగా ఆడుకొనుచుందునో చూడుము.

అన్నిమందు దుకాణములలోను, కెమిస్టుల వద్దను 4 ఔన్సుల సీసాలలోను 12 ఔన్సుల సీసాలలోను ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా Phillips' Milk of Magnesia కొనగలరు. బిడ్డలకును పెద్దవారికిని అనేక విధములుగా ఉపయోగపడును. ప్రతి సీసాతోను పూర్తివివరములు పంపబడును. నేడే ఒకసీసాను కొని ఇంటిలో వుంచుకొనుడు.

M. 32-V

కుష్ఠు, బొల్లి

సుఖరోగాదులకు మావద్ద గ్యారంటీ చికిత్సపొందుడు. వివరములకు: యస్.సుబ్బారెడ్డి అండ్ కో., గోపాలపురం, తూర్పుగోదావరి (Via) తణుకు. M. S. M.

సుకుమారమైన చర్మానికి యెక్కువ రక్షణ కావాలి

ప్రతి కోమలమైన కడుపు చర్మాన్ని కూటికూర సబ్బు Cuticura Soap కాపాడును.

కూటికూర సబ్బు
CUTICURA SOAP

అంధ్రరహట్ 60 అడుగుల లోతువరకు బావులలో నుంచి నీరు తోడును.



బలిష్టమైన తనిముట్లు! హామ్యమన్నిక!

చక్కనిపనితనము! లర్చులేని వనక!! సరసమైన ధర!!!

జరీదు వ్యవసాయదారులకు నారింజతోటలకును, పసుపుతోటలకును, పొగాకుతోటలకును యింకలోతు బావులలోనుంచి యైనను సులభముగా నీరుతోడుటకు 'ఆంధ్ర రహట్' మాత్రమే చాలా అనుకూలమైన మిషన్ అయియున్నది. అనాయాసముగాను, నిరపాయముగాను రెండెద్దులగాని పని చేయుటవల్ల మూడు మోటల నీరు సులభముగా తోడవచ్చును. రహట్‌ను నడుపుటకు ప్రతిరోజు కిరసనాయిలు లూబ్రికేటింగు ఆయిల్ మొదలగు ఇతరఖర్చులు ఏమిన్నికావు. పామానులు యాపత్తు లభిష్టమైన స్టీలు యాంగ్లర్సుతోను, సాష్టింగులతోను తయారుచేయబడినవి. కాంబ్లిటిపేరుఖర్చులు అనవసరము. ఆంధ్ర రహట్ 4 సైజులలో తయారుచేయబడును. 1½, 2, 3, 4 గాలము పొట్కెనలు బావిలోతునుబట్టి యియ్యబడును. నాలుగుజతలు యెద్దులతో తోడు నాలుగుమోటల నీళ్ల రెండు యెద్దులతోనే వచ్చును.

మాన్యుఫాక్చరర్సు:
డైమెండు మెషీనరీ మాన్యుఫాక్చరింగు వర్క్సు, బెజవాడ.
ఏజంట్లు: ఆంధ్ర ఇంజనీరింగుకంపెనీ, ఇంజనీర్సు, బెజవాడ.
జి. సుబ్బరాజు, మేనేజరు, వై. ఎం. జి సన్సు, పార్కురోడు, బెజవాడ.

డిస్పోజల్సు వేలము అమ్మకములు

రీజియనల్ కమీషనర్ (డిస్పోజల్సు) సదరన్ సర్కిల్.

యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్సు, ఎస్ప్లనేడ్, మదరాసు.

1945 సం॥ డిసంబరుకు కార్యక్రమము దిగువ యివ్వబడినది. మరియొక విధముగా తెలియజేయబడిన తప్ప వేలము లన్నియు ఉదయము 10 గంటలకు మొదలుపెట్టబడును

డిపో లేదా స్థలము పేరు.	తేదీ	స్టోరులు.	వేలముదారుని పేరు.
నావల్ స్టోర్సు డిపో, క్రోమ్‌పేట	3-12-46 4-12-46	మిగిలిపోయిన ఇనుప సామగ్రి, పరిముట్లు వగైరా.	మెసర్సు మధురై అండ్ కో, మద్రాసు
ఇ. ఎస్. డి. ఆవడి	6-12-46	మిగిలిపోయిన మక్, మక్ పాత్రలు క్లిప్పు, బార్సు వగైరా మరియు ఎలెక్ట్రికల్, హోర్డ్వేర్ జాకెట్లు షీట్లు వగైరా	మెసర్సు ఫ్రాంకు అబ్రహాం, బెంగుళూరు
హార్బరు దక్షిణపుకొనమున్న ఇంపీరియల్ కెమికల్ షెడ్డుకు దక్షిణమున ఖాళీ ప్రదేశము	7-12-46	మిగిలిపోయిన ఉక్కు లాకర్లు పెట్టెలు వగైరా	మెసర్సు గ్యాలీ అండ్ కో, మదరాసు
ఆర్. ఎ. ఎఫ్. సైడ్, అరక్కోణము	7-12-46 (ఉ. 11 గంట)	పనికిరాని బండ్లు.	మెసర్సు ఫ్రాంకు అబ్రహాం, బెంగుళూరు
ఒ. ఐ. డి. వైట్‌ఫీల్డు	9-12-46	జాకెట్లు, బ్రాజర్లు, బోపీలు, స్ట్రాప్సు, ఒవర్ బూట్లు మున్నగు ఆంటీగాస్ క్లోదింగు అయిటెములు	మెసర్సు చారీ అండ్ కో, మదరాసు
ఆర్డినెన్సు క్లోతింగు ఫ్యాక్టరీ, మౌంటు రోడ్డు, మదరాసు	9-12-46	హోను పంపులు, నీళ్ల సీసాలు మున్నగు ఏ. ఆర్. పి. సామగ్రి	మెసర్సు మధురై అండ్ కో, మద్రాసు
మెసర్సు ఫ్యాక్టరీ అండ్ కో, లిమిటెడ్, మదరాసు.	9-12-46 (మ. 3 గంట)	మిగిలిపోయిన M. S. స్ట్రాపులు	మెసర్సు గ్యాలీ అండ్ కో., మదరాసు
హిందుస్థాన్ ఎయిర్ క్రాఫ్టు లిమిటెడ్, బెంగుళూరు.	10-12-46	నాన్ ఫెర్రస్ వస్తువులు, మిగిలిపోయిన పరుకులు మున్నగు సాల్వేజి, మిగిలిపోయిన ఎలెక్ట్రికల్, కేబుల్సు, హోసు కాన్వాసు, హైడ్రాలిక్ అండ్ ఎయిర్ బ్లాక్ అండ్ కలర్ పౌడర్, బరన్ స్వీప్ అండ్ డిస్టెంపర్.	మెసర్సు చారీ అండ్ కో., మదరాసు
ప్లాట్ A1, A2 & B1, B2 (మద్రాసు హార్బరు, సౌత్ క్వే, స్టేమనకు ప్రక్కన)	11-12-46	మిగిలిపోయిన హోర్డ్వేర్, ఎలక్ట్రికల్ పరుపులు, పగ్గాలు, కాగోవలు వగైరా	మెసర్సు గ్యాలీ అండ్ కో., మదరాసు
ఎం. టి. శాల్వేజి డిపో, బెంగుళూరు.	11-12-46 12-12-46	షెవ్రలెట్ హోర్డు తదితర రకాల బండ్లు, 3 టన్ను 30 cwt 15 cwt జీప్సు, మోటారు సైకిళ్లు, ఎం. టి. భాగములు మున్నగునవి.	మెసర్సు సెక్రయ సన్సు లిమిటెడ్, మదరాసు
ఎస్. ఎస్. డి. బెంగుళూరు.	16-12-46 17-12-46	సాల్వేజి	మెసర్సు చారీ అండ్ కో, మదరాసు
ఎం. టి. శాల్వేజి డిపో, ఆవడి.	17-12-46 18-12-46 19-12-46	షెవ్రలెట్, ఫోర్డు, తదితర రకాల బండ్లు, 3 టన్, 30 cwt. 15 cwt. జీప్సు, మోటారు సైకిళ్లు, ఎం. టి. భాగములు వగైరా.	మెసర్సు ఫ్రాంకు అబ్రహాం బెంగుళూరు
ఎస్. ఎస్. డి. అల్వాయి, అవడి.	23-12-46	మమూలు సాల్వేజి అయిటెములు మరియు మిగిలిపోయిన హరికేను లాంతర్లు.	మెసర్సు గ్యాలీ అండ్ కో, మదరాసు

నోటు:—(1) మరియొక విధముగా తెలియచేయబడిన తప్ప, సాధారణముగా వివిధ డిపోలలో వేలమునకు పెట్టబడు ముఖ్యఅయిటెములు ఏరో-స్క్రాపు, ఫెరస్, నాన్-ఫెరస్ వస్తువులు, ఫెరస్ స్క్రాప్, టెంటేజి, నూలు, ఉన్నిగుడ్డలు, బ్లాంకెట్లు, నూలు, ఉన్ని పేలికలు, కంపెయినర్లు సైన్యమునకు పనికిరాక యితరుల కుపయోగించే అనేకమైన యితర వస్తువులు
(2) వేలమునకు పెట్టబడు మోటారు బండ్లు, డిపోనుండి డ్రయివుచేసికొని వెళ్లుటకు వీలైనంతగా పరీక్షచేయవలెను.
(3) వేలము కేటలాగునకు ఇతర వివరములకు పైన తెలిపిన వేలముదారులను అడగవచ్చును.
(4) వేలమునకు రెండు రోజులు ముందుగా ఆయా స్థలములవద్ద స్టోరులను తనిఖీ చూచుకొనవచ్చును

Edited, Printed& Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No· 7, Thambu Chetty Street, G. T., Madras.